ప్రజాశక్తి

మంగళవారం 16 డిసెంబర్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ముగిసిన భవానీ దీక్షల విరమణ

మీడియాతో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది సమష్టి కృషి, భాగస్వామ్యంతో భవానీ దీక్షల విరమణల కార్యక్రమం విజయవంతమైందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ సోమవారం భవానీ దీక్షల విరమణల కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవానీలతో మాట్లాడి ఏర్పాట్లపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అన్నదానం, లడ్డూ ప్రసాదం కేంద్రాలతోపాటు క్యూలైన్లలోని వారితో మాట్లాడారు. అనంతరం ఇంద్రకీలాద్రి మీడియా పాయింట్ వద్ద కలెక్టర్ లక్ష్మీశ.. ఆలయ పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వీకే శీనా నాయక్, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య తదితరులతో కలిసి మాట్లాడారు. దాదాపు ఆరు లక్షల మంది భవానీలు వస్తారని ముందే అంచనా వేసుకొని అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేశామన్నారు. ఇప్పటి వరకు 5.27 లక్షల మంది వచ్చారని తెలిపారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించడంతో కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఆధునిక సాంకేతికత, డ్రోన్ అనలిటిక్స్ సహాయంతో, అనుసంధానంతో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం (ఐసీసీసీ) మంచి సేవలందించిందన్నారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూశామని, హోల్డింగ్ ప్రాంతాలు, క్యూలైన్లు, పారిశుద్ధ్యం, పుణ్య స్నానాలు, కేశఖండన శాల వద్ద ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈసారి కోరినన్ని లడ్డూలు అందించినట్లు తెలిపారు. నాలుగువేల మంది పోలీసు సిబ్బందితో దాదాపు ఆరువేల మంది అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో సేవలందించారన్నారు. 21.25 లక్షల లడ్డూలు అందించామని, 2,13,645 మంది అన్న ప్రసాదం స్వీకరించారని తెలిపారు. పటిష్ట ప్రణాళికల ఎస్‌వోపీతో సత్ఫలితాలు వచ్చాయన్నారు. పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ మాట్లాడుతూ ఆలయ అధికారులతోపాటు వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యంతో కార్యక్రమం సాఫీగా జరిగిందన్నారు. ఆలయ ఈవో వీకే శీనా నాయక్ మాట్లాడుతూ భవానీలకు మంచినీటి బాటిళ్లతో పాటు బిస్కట్లు, పాలు అందించామన్నారు. 15 లక్షలకుపైగా నీటి బాటిళ్లు అందించామని తెలిపారు. మంగళవారం సాయంత్రం వరకు కూడా భవానీలకు ప్రత్యేకంగా ఉచిత దర్శన ఏర్పాట్లు కొనసాగుతాయని తెలిపారు.

'వందే భారత్'తో రవాణా మెరుగుదల

● కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ● రైలులో నరసాపురం నుండి గుడివాడ వరకు ప్రయాణం

గుడివాడ చేరుకున్న వందే భారత్ రైలుకు ఘన స్వాగతం పలుకుతున్న కూటమి శ్రేణులు

ప్రజాశక్తి - గుడివాడ : అభివృద్ధే కూటమి ప్రభుత్వ అజెండా అని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. సోమవారం మధ్యాహ్నం నరసాపురంలో ప్రారంభమైన వందే భారత్ నరసాపురం - చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ రైలు సాయంత్రానికి గుడివాడ జంక్షన్ చేరుకుంది. కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితర ప్రముఖులు నరసాపురం నుండి గుడివాడ వరకు వందే భారత ఎక్స్ప్రెస్ రైలులో ప్రయాణించారు. గుడివాడ జంక్షన్‌లో కూటమి శ్రేణులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ స్టేషన్ లాంజ్‌లో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో రైల్వేలు, హైవేల కనెక్టివిటీని అందుబాటులోకి తేవడం ద్వారా అభివృద్ధికి అవకాశాలు ఏర్పాటవుతాయన్నారు. వందే భారత్ లాంటి సర్వీసులు, ఇతర కనెక్టివిటీ రవాణా మార్గాలు అందుబాటులోకి వస్తే ఆ ప్రాంతాల్లోని వర్తక, వాణిజ్య వ్యాపారాలు పెరిగి అభివద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున విద్య ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని రైలు సర్వీస్‌లను మన ప్రాంతాలకు తీసుకొస్తానని చెప్పారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ వందే భారత్ రైలు 100 కిలోమీటర్ల లోపు స్టాప్ అవకాశం లేకపోయినా తన విజ్ఞప్తి మేరకు మంత్రి శ్రీనివాస వర్మ, బందరు ఎంపి వి.బాలశౌరి సహకారంతో గుడివాడలో కూడా స్టాప్ ఏర్పాటు చేశారని తెలిపారు. విజయవాడ వరకు ఉన్న హైదరాబాద్ సర్వీస్‌లను మచిలీపట్నం వరకు పొడిగించాలని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మకు ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఏపీఐసీసీ ఛైర్మన్ మంతెన రామరాజు, మాజీ మంత్రి పీతల సుజాత, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి పాల్గొన్నారు.

చల్లపల్లిలో కారు బీభత్సం

ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - చల్లపల్లి : చల్లపల్లి పోలీస్‌స్టేషన్ బజారులో సోమవారం సాయంత్రం కారు బీభత్సం సష్టించింది. ఈ సంఘటనలో ఒకరు మరణించగా, ముగ్గురికి గాయాలయ్యాయి. చల్లపల్లి పోలీస్‌స్టేషన్ బజారులో వెళుతున్న కారు మొదట ఇనుప దుకాణాల సమీపంలో టూవీలర్‌ను ఢీకొంది. ఆ తర్వాత రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న నానమ్మ, మనవరాలిని ఢీకొంది. అదే వేగంతో ముందుకు వెళ్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా నడుచుకుంటూ వెళుతున్న హెల్త్ సూపర్వైజర్‌ను ఢీకొంది. కారు ఢీకొనటంతో హెల్త్ సూపర్వైజర్ కారు బానెట్‌పై పడిపోయారు. కారు ఆగకుండా వేగంతో కొద్దిదూరం వెళ్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మండపాన్ని బలంగా ఢీకొని ఆగింది. ఈ ప్రమాదంలో పురిటిగడ్డ పీహెచ్‌సి హెల్త్ సూపర్వైజర్‌గా పనిచేస్తున్న నాగాయలంకకు చెందిన నందిగామ కమలాకరరావు (60) కారుబానెట్ పైపడి అక్కడికక్కడే మరణించారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. ద్విచక్ర వాహనంపై వెళుతున్న గెల్లి రాధాకృష్ణ, కూతాడి నాగమల్లేశ్వరి, మనమరాలు కూతాడి జెనీలియాకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను తొలుత చల్లపల్లి ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి, ప్రాథమిక చికిత్స అనంతరం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కారు నడిపిన వ్యక్తి స్థానిక పొట్టిశ్రీరాములు వీధిలోని వాటర్‌ప్లాంట్ నిర్వాహకుడు శ్రీనివాసరావుగా స్థానికులు చెబుతున్నారు. బ్రేక్ వేయబోయి ఎక్సలేటర్ నొక్కినట్లు చెబుతున్నారు. కారు నడుపుతున్న వ్యక్తికి సైతం గాయాలుకాగా, అతడిని ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అతడు కారు కొత్తగా నేర్చుకుంటున్నాడనీ, పూర్తి స్థాయిలో అనుభవం రాలేదని చెబుతున్నారు. పోలీసులు కారును స్వాధీనం చేసుకున్నారు. కమలాకరరావు మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు భవానీపురంలో జగన్ పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మంగళవారం విజయవాడలో పర్యటించనున్నారు. ఉదయం 9.20 గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు గన్నవరం చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన విజయవాడ భవానీపురం వెళతారు. మధ్యాహ్నం 12.50 గంటలకు ఇటీవల కూల్చివేసిన 42 గహాల స్థలాలను పరిశీలించి బాధితులతో మాట్లాడతారని వైసిపి ఎన్టీఆర్ జిల్లా కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది.

సంక్షేమం కట్ !

● ఎస్‌సిలకు విద్యుత్ బిల్లు ● ఖాతాలో పడని ఉచిత గ్యాస్ సిలిండర్ నగదు ● కిడ్నీ బాధితురాలికి అందని పింఛన్ ● ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ప్రభుత్వం సంక్షేమ పథకాలకు కత్తెర పెడుతోంది. ఈ మేరకు సోమవారం మచిలీపట్నంలోని కలెక్టరేట్లో జరిగిన 'సమస్యల పరిష్కార వేదిక'లో ఫిర్యాదులు వచ్చాయి. ఎస్‌సిలకు ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను నిలిపివేశారని, 120 యూనిట్లు విద్యుత్ వినియోగిస్తే రూ.900 చెల్లించాలని విద్యుత్ అధికారులు బిల్లు ఇచ్చారని కృష్ణాజిల్లా నందివాడ మండలం తిమ్మలపల్లికి చెందిన ఎరుకపాటి రత్నప్రసాద్ వాపోయారు. ఉచిత విద్యుత్ పునరుద్ధరించాలని కోరారు. ఉచిత గ్యాస్ సిలిండర్ నగదు తన ఖాతాలో జమ కాలేదని, మూడు సిలిండర్లకుగాను రూ.2,600 ఖాతాకు జమ చేయాలని పెడన 10 వార్డుకు చెందిన గొల్ల నాంచారయ్య కోరారు. కిడ్నీ వ్యాధి డయాలసిస్‌కు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని, మూడు నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా పింఛను మంజూరు చేయడం లేదని చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కొండపల్లి సంపూర్ణ వాపోయారు. వాహన మిత్ర నగదు జమ చేయాలని గూడూరు మండలం మల్లవల్లికి చెందిన ఆటో డ్రైవర్ ఆవుల రమేష్ కోరారు. చల్లపల్లి - నడకుదురు రోడ్డు పక్కనున్న చిరువ్యాపారాలు తొలగించాలని చల్లపల్లి పంచాయతీ అధికారులు నోటీసులు ఇచ్చారని, వ్యాపారాలు తొలగించి తమ పొట్టకొట్టొద్దని ఆ గ్రామానికి చెందిన నంద్యాల ప్రభు, పావులూరు శేషగిరి తదితరులు వినతిపత్రం అందించారు. కంకిపాడు మండలం నెప్పల్లిలో అన్యాక్రాంతమైన విజయవాడ కనకదుర్గ ఆలయానికి చెందిన 4.41 ఎకరాల భూములను సంబంధిత శాఖ స్వాధీనం చేసుకోవాలని విజయవాడ పడమటకు చెందిన గగ్గర కష్ణారావు విజ్ఞప్తి చేశారు. పమిడిముక్కల మండలం వేల్పూరు డ్వాక్రా ఎపిఎం గ్రూపు రికార్డులు తీసుకుపోయారని, నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేని వారికి విఒఎగా నియమించారని డ్వాక్రా గ్రూపు మహిళ వనంబత్తిన వీరలక్ష్మి ఫిర్యాదు చేశారు. దింటిమెరక గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం సమీపంలో కాల్వగట్టుపై ఏర్పాటుచేసిన మద్యం బెల్టు షాపు తొలగించాలని ఆ గ్రామానికి చెందిన జొన్నలగడ్డ రాజగోపాల్‌రావు కోరారు.

కార్పొరేట్ల దోపిడీని సహించం

సిఐటియు పతాకావిష్కరణల్లో నేతలు

విజయవాడలోని సిఐటియు రాష్ట్ర కార్యాలయం వద్ద పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు

సిఐటియు అఖిలభారత 18వ మహాసభ సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం యూనియన్ల దిమ్మెల వద్ద వాడవాడలా పతాకావిష్కరణలు జరిగాయి. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో సిఐటియు పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఉద్యోగ, కార్మిక సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిత్యం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులు కాలరాస్తోందన్నారు. లేబర్ కోడ్లను కార్పొరేట్లయిన అంబానీ, ఆదానీలకు అనుకూలంగా రూపొందించిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో కట్టబెడుతోందన్నారు. మరోపక్క కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. తక్షణమే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రోజుకు 8 గంటల పని విధానాన్ని మార్చి 10 గంటలకు పెంచిందని, మహిళలతో రాత్రిపూట పని చేయించేందుకు అనుమతిస్తూ చట్టం చేయడం కార్మికుల్ని మరింత దోపిడీ చేయడమే అవుతుందని అన్నారు. పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు కనీస భద్రత కల్పించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ల సేవలో మునిగి తేలుతున్నాయని విమర్శించారు. దీనిని కార్మిక వర్గం సహించబోదని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరిగే సిఐటియు అఖిల భారత 4వ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

భవానీ దీక్షల విరమణలో 80 టన్నుల దుస్తులు తొలగింపు

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : భవానీల ఇరముడుల కార్యక్రమం సోమవారంతో విజయవంతంగా ముగిసింది. ఈ నెల 11 నుంచి 15వ తేదీతో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా శానిటేషన్, ఇతర ఏర్పాట్లను నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర నేతృత్వంలో ప్రజారోగ్య విభాగం ముఖ్యఅధికారి డాక్టర్ కె అర్జునరావు, ఇతర అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షించారు. విఎంసి ప్రధాన కార్యాలయం ఏరియాతోపాటు వినాయకుని గుడి, కెనాల్ రోడ్, మోడల్ గెస్ట్ హౌస్, వాటర్ పాయింట్లు, టాయిలెట్ల పాయింట్లు, కేశఖండన శాల, హోల్డింగ్ ఏరియా, ప్రాంతాలను కమిషనర్‌తో పాటు ఇతర అధికారులు నిరంతరం పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఏర్పాట్లను కల్పించారు. చివరి రోజు సోమవారం కూడా కమిషనర్, ఇతర అధికారులు పరిశీలించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. 300 ఇంజనీరింగ్ అధికారులు, వెహికల్ డిపో సిబ్బంది సమన్వయంతో 22 లక్షల వాటర్ బాటిళ్ళు, 8 లక్షల వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశామని కమిషనర్ తెలిపారు. 28 ప్రదేశాలలో తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. 15,000 లీటర్స్ సెంటెడ్ ఫినాల్‌తో ఎప్పటికప్పుడు శుభ్రపరిచారని తెలిపారు. 25 గల్పర్ వాహనాలతో మరుగుదొడ్ల వ్యర్థాలను తొలగించారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా 1690 మంది పారిశుద్ధ్య కార్మికులతో మూడు షిఫ్ట్ లలో పారిశుధ్యం నిర్వహించినట్లు తెలిపారు. 3500 డస్ట్ బిన్నులు, 25 ప్రదేశాలలో 60 కంపాక్టర్ బిన్నులను, ఆ వ్యర్థాలను తొలగించేందుకు ట్రాక్టర్లు, డీసీఎం వాన్లు, సిఎన్జి ఆటోలు, కంపాక్టర్ వంటి వాహనాలను ఉపయోగించినట్లు తెలిపారు. 250 టన్నుల బ్లీచింగ్ పౌడర్ దర్శన రహదారుల్లో వేశారని తెలిపారు. దాదాపు 380 టన్నుల వ్యర్థాలను, 80 టన్నుల భవాని దుస్తులను తొలగించారని కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అన్నమయ్య సంకీర్తన

విజయవాడ : స్థానిక రామకష్ణాపురంలో సోమవారం సాయంత్రం కస్తూరి గోపాలరావు అన్నమయ్య సంకీర్తన గానం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో చావలి శ్రీనివాస్, చావలి కష?మోహన్ భక్త బ ందం, ఆలయ ధర్మకర్త అద్దంకి సత్యనారాయణ ప్రసాద్, వీరుభట్ల అరుణ్ కుమార్ శర్మ, ఎం.ఎం.శర్మ, దయాకర్, నీరజ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని 29వ వార్డు అయ్యప్ప నగర్‌లో రూ.30 లక్షల వ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పరిశీలించారు. వెల్డింగ్ శ్రీను ఇంటి వద్ద నుంచి ప్రభుత్వ గర్ల్స్ హాస్టల్ వరకు, అలాగే కాసర్గడ్డ నరేష్ ఇంటి వద్ద నుంచి గెల్ల పూర్ణయ్య ఇంటి వరకు నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులను వార్డు కౌన్సిలర్ కంచేటి గీతారాణి తో కలిసి పరిశీలించి, పనుల నాణ్యతను కాపాడుతూ నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పునుగుపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మల్లెల సీతమ్మ, వైస్ చైర్మన్ అడుసుమిల్లి ప్రభాకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. శుభాకాంక్షలు తెలుపుతున్న గోపాలకష్ణ విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడు దూళిపాళ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గింజను కొనుగోలు చేస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ మార్కెట్ యార్డులో రైతుల నుంచి జరుగుతున్న ధాన్యం సేకరణ ప్రక్రియను సోమవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మల్లెల సీతమ్మ, వైస్ చైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్, రైతు నాయకులతో కలిసి మార్కెట్ యార్డ్‌లోని ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను న్యాయమైన మద్దతు ధరతో కొనుగోలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి భవాని, గౌరవరం పీఏసీఎస్ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, గోపాలకష్ణ రైతు సేవా సహకార సమితి చైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు, కష్ణ ఫార్మర్స్ చైర్మన్ యానాల గోపీచంద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఇస్లావతు శ్రీను నాయక్, కౌన్సిలర్ తుమ్మల ప్రభాకర్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య, మార్కపుడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: సొసైటీ నుండి లోన్ తీసుకున్న సభ్యులందరూ సకాలంలో లోను వాయిదాలు చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలని సొసైటీ అధ్యక్షులు ఎం కృష్ణయ్య తెలిపారు. పట్టణంలోని టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఎం కృష్ణయ్య అధ్యక్షతన ది జగ్గయ్యపేట అండ్ వత్సవాయి మండల పరిషత్, జిల్లా పరిషత్ స్కూల్స్ ఎంప్లాయిస్ కో- ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ మహాజన సభ ఆదివారం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా కెడిసిసి బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కృష్ణయ్య మాట్లాడుతూ సొసైటీ నుండి లోన్ తీసుకున్న సభ్యులందరూ సకాలంలో లోను వాయిదాలు చెల్లించాలని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ సొసైటీలో లోన్ తీసుకున్న సభ్యులందరూ వ్యక్తిగత ఇన్సూరెన్స్ తీసుకోవాలని సూచించారు. నెట్టెం రఘురాం మాట్లాడుతూ సొసైటీ నుండి లోన్ తీసుకొన్న సభ్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సభలో టీచర్స్ కో-ఆపరేటివ్ సోసైటీ నుండి లోన్ కొరకు దరఖాస్తు చేస్తున్న 13 మంది సభ్యులకు కలిపి మంజూరైన రూ.1,02,75,000 చెక్కును పంపిణీ చేశారు.

విజయవాడ 3వ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.183 & 2022 E.P.305 of 2024

కొడువటి శ్రీను - డిక్రీ హోల్డరు
మరియు
గుడ్ల వెంకట దుర్గ వగైరా - జె.డి.ఆర్స్

టు:
గుడ్ల ఏసు, తండ్రి: రామారావు, 9-41-48బి, పోతిన వారి వీధి, వడ్డెర పేట, ఆంజనేయ వాగు, కొత్తపేట, విజయవాడ-1.

యీ నెంబరు 2వ జె.డి.ఆర్ మీద డిక్రీ బాకీ వసూలు నిమిత్తం అరెస్టు EP దాఖలు చేయగా అరెస్టు నోటీసు నిమిత్తం ది. 30-12-2025వ తేదీకి వాయిదా వేసినారు. సదరు జె.డి.ఆర్.కు ఏమయినా ఆక్షేపణలు ఉన్నచో పై వాయిదా రోజు పై కోర్టులో ఉదయం 10.30లకు హాజరయి తెలపుకోవలెను. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
పి.శేషు మోహన్
డి.హెచ్.ఆర్. తరుపున అడ్వకేట్

మహారాజశ్రీ విజయవాడ 5వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టులో
ఓ.యస్.2328/2022

బిట్వీన్ :
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వి.యం.సి. బ్రాంచ్, విజయవాడ. ... వాది
మరియు
1) మీసాల లక్ష్మణ్ రావు
2) తుపాకుల వెంకట దుర్గ ... ప్రతివాది,

టూ
1) మీసాల లక్ష్మణ్ రావు S/o సింహచలం (డి-1) డోర్.నెం.8-10-04, అబ్దుల్ రాజాక్ వీధి, గాంధిబొమ్మ సెంటర్, వించిపేట, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా.
2) తుపాకుల వెంకట దుర్గ W/o సోమి వెంకటశ్వర్లు డోర్.నెం.8-11-3/1, నారాయణ స్వామి వీధి, గాంధిబొమ్మ సెంటర్, వించిపేట, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా.

పై దావాలో ప్రతివాదులు అయిన మీరు శ్రీ కోర్టువారు పంపిన దావా సమన్లు తీసుకోనక అబద్ధపు సంగతులతో త్రిప్పి పంపుచున్నందున, మీరు పై కోర్టువారి ఎదుట హాజరు అగుటకు గాను ది.31-12-2025న తేదిన వాయిదా వేసిన్నారు. కనుక మీరు పై తేదిన పై కోర్టు వారి ఎదుట ది. 31-12-2025వ తేదిన ఉదయం 10:30 ని॥లకు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకరం)
వాయిదా తేది:31-12-2025

ఇట్లు
విజయవాడ — **శిష్టాశివశంకర ప్రసాద్**
12-12-2025 — **వాది తరుపున అడ్వకేట్**

ANDHRA PRADESH INDUSTRIAL INFRASTRUCTURE CORPORATION LIMITED
(An undertaking of the Govt. of Andhra Pradesh)
Zonal Office: Industrial Park : VIJAYAWADA - 520 007.

e-Procurement Notice

TENDER NOTICE No. 12,13/ZM-VJA/APIIC/2025-26 — Dt: 12-12-2025

Name of the works: Sealed quotations of Market rates called for Estimate purpose 1.Interior & Electrical works at Construction of convention centre of Dr. B.R. Ambedkar Swaraj Maidan, PWD Grounds, Vijayawada, Andhra Pradesh and 2. Retrofitting Works at CPC Mega Food Park, Mallavalli, Krishna District. The tenderer has to review the technical specification and submit the market rate, which shall be used for estimation purpose and APIIC does not guarantee in awarding the work, since the same will be used for estimation purpose only. Last date for submission of sealed quotations is **18.12.2025 upto 3.00 P.M** either through **www.apeprocurement.gov.in. (Or) offline mode (zm.vij.apiic@nic.in) at O/o The Zonal Manager, APIIC Limited, Vijayawada. The details of Tender notice and relevant specifications can be downloaded from website www.apeprocurement.gov.in.**

ZONAL MANAGER
APIIC : VIJAYAWADA

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు, మచిలీపట్నం లో
Insolvency Petition No. 16 of 2024

బిట్వీన్ :
ముక్కు మహాలక్ష్ముడు ... పిటీషనర్
మరియు
బాలు రామిరెడ్డి మరియు 28 ఇతరులు .... రెస్పాండెంట్స్

6) దాసరి లీలా రాణి, భర్త, భాస్కరరావు, నివాసం. డోరు నెం.14/196-54-1, పంచలగూడెం, మచిలీపట్నం, కృష్ణాజిల్లా-521001, సెల్ నెం. 81251 28939.
7) మోదుగుమూడి గాంధీ, తండ్రి, పాండురంగారావు, నివాసం, డోరు నెం.14/196, గోపాల్ నగర్, మచిలీపట్నం, కృష్ణాజిల్లా .

పై దావాలో ది. 19-12-2025 న, ఉదయం గం.10.30 లకు పై కోర్టు వారి ముందు 6 మరియు 9 రెస్టాండెంట్స్ హాజరగుటకు కోర్టు వారు పైన వ్రాయబడిన రెస్టాండెంట్స్ స్వయంగా గానీ, వారి న్యాయవాది గారి ద్వారా గానీ హాజరగుటకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. లేని యెడల రెస్పాండెంటుకు పరోక్షమున కోర్టు వారు తీర్పునిచ్చెదరు.

(కోర్టు వారి అనుమతితో)

మచిలీపట్నం — ఇట్లు
ది. 14-12-2025 — కోట మెహర్ ప్రసాద్
వాది తరపు అడ్వకేట్,
డోరు నెం. **17-305**ఏ ఈడేపల్లి, మచిలీపట్నం,
ఫోన్ నెం. **9440772309**

IN THE COURT OF THE CHAIRMAN MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL A ADDL. CHIEF JUDGE CITY SMALL CAUSES COURT. AT :: HYDERABAD.
MV O.P. NO. 1173 OF 2025

BETWEEN
Madipalli Parvathi & Others ...CLAIMANTS
AND
Sanket Jhaveri & Others ...RESPONDENTS

TO
1. Sanket Jhaveri S/O: Dilip Jhaveri, Aged: 49 years, Occ: Business, R/O: H.No. 54-14/8-25, Satyam Towers, Road No.7, Vijayawada (Urban) Bharathi Nagar, Opp: Ram mandir, Vijayawada, A.P.520008 (Driver of Maruti Ertiga Car bearing No.AP 39-ON-7825) ...R1
2. Namrata Jhaveri W/O: Sanket Jhaveri, Aged: Major, Occ: Business R/O : H.NO: 54-14/8-25, Satyam Towers, Road NO: 7, Vijayawada (Urban) Bharathi Nagar, OPP: Ram Mandir, Vijaywada A.P-520008 (Owner of the Maruti Ertiga Car bearing No: AP-39-QN-7825) ... R2

"Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M. V. Act.

Please take notice that the above O.P. stands posted to 05-01-2026 for your appearance, you are required to appear before Hon'ble Court at 10:30 a.m. on the above date either in person or through an advocate, failing which the matter will be decided exparte.

// BY ORDER OF THE COURT //
M.SRINIVAS REDDY
ADVOCATE
Flat NO: 502, RAINBOW TOWERS, Sri Laxminagar Colony, Road No. 2, Mansoorabad, Hyderabad.
Cell NO: 9440363753.

CHANGE OF NAME

I, MANIKONDA SRINIVASA SIVASANKARA SARMA S/O. BHUJANGA RAO, R/o.D.NO.76-11-11A, Kollaforum road, Bhavanipuram, Vijayawada -520012, NTR District, A.P., In My Xth class My name was mentioned as MANIKONDA SIVASANKARA SARMA, As per Aadhar card My name was mentioned as MANIKONDA SANKARASARMA SRINIVASA RAO, In above mentioned all 3 names were Referred to one and same person i.e., myself and have changed My Name to MANIKONDA SRINIVASA SIVASAN KARA SARMA for all purposes.

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT GUDIVADA
O.S. No. 261/2024

Between:
State Bank of India, Gudivada, rep. by its Chief Manager .... Plaintiff.
AND
Dhanala Madhu, S/o. Late Syamsundararao, Hindu, aged about 35 years, Employee, R/o. D.No.6/207-B1, Peddaveedi, Gudivada, Krishna District, Gudivada JCJC. .... Defendant.

పై నెంబరు దావాలోని ప్రతివాదికి శ్రీ కోర్టు వారి ద్వారా పంపిన సమన్లు సెర్వ్ కానందున సమన్స్ సబ్ స్టిట్యూట్ సర్వీస్ ద్వారా అమలు చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై నెంబరు దావాలోని Defendant ది. 17-12-2025వ తేదీన ఉదయం 10-30 గంటలకు కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల పై నెంబరు దావా పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 17-12-2025

ఇట్లు
శ్రీ జి.యల్.యన్.వి. అప్పాజి, బి.కామ్ బి.యల్.
వాది తరపు న్యాయవాది

వేలం ప్రకటన
మహారాజశ్రీ నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెంబరు: 3/2022 ఇన్ ఓ.ఎస్.నెం.193/2017 (గుడివాడ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు దాఖలా)

బిట్వీన్ :
కొంకితాల వెంకట ఆంజనేయ ప్రసాద్, తండ్రి : నరశింహారావు, నివాసం : 6/143, పెదవీధి, గుడివాడ పట్టణం, గుడివాడ మండలం, కృష్ణా జిల్లా. ...డి.హెచ్.ఆర్
మరియు
అరిగే క్రాంతి కుమార్, తండ్రి వెంకటేశ్వరరావు, కామాక్షి సామిల్, పుట్రేల గ్రామము, విస్సన్నపేట, ఎన్.టి.ఆర్. జిల్లా, (గతములో కృష్ణాజిల్లా) ...జె.డి.ఆర్

ఎన్.టి.ఆర్ జిల్లా (గతములో కృష్ణా జిల్లా), విస్సన్నపేట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విస్సన్నపేట మండలం, పుట్రేల గ్రామంలో ఆర్.ఎస్. నెంబరు : 640/7లో య.0-20 3/4 సెంట్లు నందు 1/2వ వంతు అవిభాజ్యపు హక్కుతో పై తెలిపిన జె.డి.ఆర్ యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో వుండి, యీ డిక్రీ బాకీ క్రింద జప్తు కాబడి, వేలం కావలసియున్న ఆస్తికి హద్దులు :
తూర్పు : అరిగే శ్రీనివాసరావు గారి ఆస్థి.
దక్షిణం : రోడ్డు
పడమర : రామస్వామాచార్యులు గారి ఆస్థి
ఉత్తరం : కొర్రా భాస్కరరావు గారి ఆస్థి
డి.హెచ్.ఆర్. విలువ : 2,00,000/-
అమీనా విలువ : 3,00,000/-లు

పైన తెలిపిన ఆస్థిని శ్రీకోర్టు వారు ది.27-01-2026వ తేదీన ఉదయం 10.30 ని॥లకు బహిరంగ వేలము వేయుదురు. కావలసిన వారు పాడుకొనవచ్చును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

పల్లగాని రాంబాబు
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది
నూజివీడు.

వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ఆక్రమణలు తొలగించాలని వినతి

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక ఏలూరురోడ్డులోని మౌం ట్ కార్మెల్ చర్చి (ఆర్‌సియం) ఎదురుగా కొంత మంది ఆక్రమించి వ్యాపారం కొనసాగిస్తున్నారని వెంటనే మున్సిపల్ అధికారులు ఆక్రమణలు తొలిగించాలని చర్చి సభ్యులు ప్రజ సమస్యల పరిష్కార వేదికలో సోమవారం మున్సిపల్ కమిషనర్ మనోహర్‌కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారి ఏసుబాబును వెంటనే ఆక్రమణలు తొలగిం చాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్. రాజు, జి.వినిసెంట్, కె.మహేష్, రాజు, సిహెచ్ జ్యోషి, ఆర్.చిన్న, కె.జానీ, జి.బాలకుమార్ పాల్గొన్నారు.

లంకమ్మ దేవస్థానం బోర్డు సభ్యులకు సన్మానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు విశేషంగా కృషిచేసిన తెలుగు మహిళా నాయకురాలు యాసం లంకమ్మ, జనసేన పార్టీ నాయకురాలు మతి శివపార్వతిలు శ్రీ లంకమ్మ అమ్మవారి టెంపుల్ కమిటీ సభ్యులుగా ఎంపికైనందుకు వారికి ఆ పార్టీల నాయకులు సత్కారం చేశారు. సోమవారం లంకమ్మ, శివ పార్వతి లఇంటికి వెళ్లి వారికిమండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు గుడివాక శివరావు, పిరాటి రాంబాబు, షేక్ బషీర్, పసుపులేటి కృష్ణ, లాల్, డేగల రాఘవ, సిద్ధ బత్తిన హరినాథ్ బాబు, కమ్మిలి సాయి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - గుడివాడ : చిరంజీవి యువత ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం అభినందనీ యమని గుడివాడ డియస్‌పి ధీరజ్ వినిల్ అన్నారు. సోమవారం స్థానిక గుడివాడ సాల్వేషన్ ఆర్మీ చర్చ్ హాస్టల్లో చిరంజీవి యువత అధ్యక్షుడు ఎంఎంకె ఆధ్వ ర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ధీరజ్ వినీల్, విశ్రాంత ఐఆర్ఎస్ కాకొల్లు భస్కాకరరావులు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి నాయ కులు గుత్తా చంటి, మాటూరి రంగనాథ్, కాపు నాయ కులు రాంబాబు, పొన్నూరు రామకృష్ణ పాల్గొన్నారు.

వారంతపు సెలవులు ఇవ్వాలని కాంట్రాక్టు స్టాఫ్ నర్సుల వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో ప్రాథమిక వైద్య కేంద్రాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు చాలా సమస్యలతో బాధపడుతూ ఉద్యోగాలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ కృష్ణాజిల్లా స్ట్రగుల్ కమిటీ జిల్లా కార్యదర్శి సౌమ్య రేఖ ఆధ్వర్యంలో పలువురు స్టాఫ్ నర్సులు కలిసి జిల్లా కలెక్టర్ డికె బాలాజీకి ఫిర్యాదు అర్జీ అందజేశారు. తొలుత ధర్నా చౌక్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ జిల్లా కార్యదర్శి సౌమ్య రేఖ మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రాథమిక వైద్య కేంద్రాల్లో ముగ్గురు స్టాఫ్ నర్సులు మాత్రమే మూడు షిఫ్టులలో పని చేస్తున్నారని, ఒకరోజు తీసుకునే డే ఆఫ్ (వీక్లీ ఆఫ్) ఇవ్వడానికి జిల్లా వైద్యాధికారి నిరాకరిస్తున్నారని, అత్యవసర సమయంలో కూడా సాధారణ సెలవు ఇవ్వడానికి వైద్యాధికారి నిరాకరిస్తు న్నట్లు ఆ అర్జీలో పేర్కొన్నారు. రాత్రి షిఫ్ట్ లో భద్రతా సిబ్బంది లేదా సపోర్టింగ్ షాప్ లేకుండా మహిళా స్టాఫ్ నర్స్ ఒకరు మాత్రమే అభద్రత భావంతో విధులు నిర్వహించాల్సి వస్తుందని ఆరోపించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నాలుగవ స్టాఫ్ నర్స్ సపోర్టింగ్ స్టాఫ్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిరసనకు సిఐటియు జిల్లా కార్యదర్శి బూర.సుబ్రమణ్యం సంఘీభావం తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో స్టాఫ్ నర్సులు సి హెచ్ రాణి, ఎం.ప్రవీణా, ఎన్.సునీత, పి.ఆదిలక్ష్మి, పి.వాసంతి, కె.ఆశాజ్యోతి, కె.నాగలక్ష్మి, డి.విజయ లక్ష్మి, తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న స్టాప్టనర్సులు

అవసరాన్ని బట్టి పని సర్దుబాటు చేసుకోవచ్చు : డిఎంహెచ్ఒ

ఈ విషయంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.యుగంధర్ ను వివరణ అడగగా స్టాఫ్ నర్సులు సెలవులు తీసుకోవద్దు అని అనలేదని, అవసరాన్ని బట్టి సర్దుబాటు చేసుకోమని చెప్పానని, ఆ విధంగా విధులు నిర్వహించుకోవాలని వివరణ ఇచ్చారు.

ర్యాగింగ్‌తో జీవితం నాశనం : డిఎస్‌పి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని గుడివాడ డీఎస్పీ ధీరజ్ వినీల్ అన్నారు. గుడ్లవల్లేరు వీవీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కాలేజీలోని విద్యార్థులకు నిర్వహించిన అవగాహనా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు విద్యార్థిని, విద్యార్థులకు బాలలపై జరిగే నేరాలు, రహదారి భద్రతా పై,మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బాలికలకు ఏవైనా బ్యాడ్ టచ్ సంఘటనలు ఎదురైనపుడు ఎలా స్పందించాలి, సైబర్ మోసాలకు బలికాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు మరియు వాటి వల్ల వ్యక్తిగత, సామాజిక జీవితంపై కలిగే ప్రభావాలను గురించి విద్యార్థులకు డీఎస్పీ వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతపై అవగాహన పెంపొందించి, ఏవైనా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే ఏ విధంగా పోలీసు వారికి సమాచారం 112, 1930 ద్వారా అందించి సహాయం పొందాలనే విషయాల్ని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు, అధ్యాపకులు, గుడివాడ రూరల్ సిఐ ఎస్.ఎల్. ఆర్.సోమేశ్వరరావు, గుడ్లవ ల్లేరు ఎస్.ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ,సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి ధీరజ్ వినీల్

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీ పట్నం మున్సిపల్ చైర్మన్ గా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుని మచిలీపట్నం ప్రజల దాహార్తిని తీర్చిన చరిత్ర బాబా ప్రసాద్ సొంతమని వక్తలు కొనియాడారు. మున్సిపల్ చైర్మన్‌గా పట్టణ అభివద్ధికి బాబా ప్రసాద్ చేసిన కషి మరువలేనిదన్నారు. సోమవారం మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని కన్యకా పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో వేద పండితుల ఆశీర్వచనాలతో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్యకా పరమేశ్వరి దేవ స్థాన ప్రతినిధులు, కూటమి నాయకులు ఊకంటి రాంబాబు, బండారు నాని, ఖలీల్, మంత్రి పద్మి, కొలపల్లి గణేష్, గడ్డంరాజు పాల్గొన్నారు.

ఇంధన పొదుపుపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రతి ఒక్కరూ ఇంధనం పొదుపు చేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని కలెక్టరేట్ నుండి విద్యుత్ ఆదాపై అవగాహన ర్యాలీని సంయుక్త కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్తును పొదుపుగా వినియోగిస్తే ఎన్నో ప్రయోజనాలు చేకూరుతా యన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద రైల్వే క్రాసింగ్ వద్ద వాహనదారులు ఇంజన్లను ఆపివేసి ఇంధనాన్ని పొదుపు చేయాలన్నారు. ఈ ర్యాలీలో పలువురు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.**పజాశక్తి-ఉయ్యూరు :** ప్రకృతి ప్రసాధించిన సహజ వనరులను వృథాచేయకుండా పొదుపుగా ఉపయోగించా లని ఏజిఆంక్ఎస్ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శివనాథ్ అన్నారు. జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం కళాశాలలో నిర్వహించిన కార్య క్రమంలో ఆయన ఇంధన పొదుపు ఆవశ్యకతను సవివరంగా తెలియజేశారు. పర్యావర ణ పరిరక్షణ, స్థిరమైన అభివద్ధిని నిర్ధారించడానికి ఇంధన వనరులు పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్‌పోటీలు, అవగాహన చర్చలు నిర్వహి వాంచారు. అనంతరం ఎన్సీసీ క్యాడెట్లతో కలసి అవగాహన ప్రదర్శన చేపట్టారు. క ళాశాల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్కుమార్, ఎన్సీసీ ఆఫీసర్ పి.శ్రీరామ్తేజ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె. శేఖర్ బాఆబు, ఆర్వి శివరావు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ఇంధన పొదుపు చర్యలు పాటిస్తూ భావితరాలకు భరోసా ఇవ్వాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే స్వగృహం వద్ద ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంధన పొదుపు వారోత్సవాల పోస్టర్, ప్రచార పత్రికలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించేలా ఇంధన వనరులను బాధ్యతతో వినియోగించాలన్నారు. విద్యుత్ శాఖ ఇంజనీర్ జి.బి శ్రీనివాసరావు, ఏడీలు బాపిరాజు, కిరణ్ బాబు, ఏఈలు బ్రహ్మానందరావు, ఉష, సూర్యప్రకాశరావు, శ్రీహరి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బందరు కలెక్టరేట్‌లో...

గుడివాడలో...

చల్లపల్లిలో కారు బీభత్సం

- ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి చల్లపల్లి : చల్లపల్లి పోలీస్టేషన్ బజారులో సోమవారం సాయంత్రం కారు బీభత్సం సృష్టించిన సంఘటనలో ఒకరు మృతిచెందగా, ము గ్గురికి గాయాలయ్యా యి. చల్లపల్లి పోలీ స్టేషన్ బజారులో వెళుతున్న కారు మొదట ఇనుప దుకాణాల సమీపంలో టూవీలర్ను ఢీకొంది. ఆ తర్వాత, అది రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ఒక వృద్ధురాలిని, ఒక యువతిని అదే వేగంతో ముందుకు వెళ్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా నడుచుకుంటూ వెళుతున్న హెల్త్ సూపర్వైజర్ను ఢీకొంది. కారు ఢీకొనటంతో హెల్త్ సూపర్వైజర్ కారు బానెట్ పై పడిపోయారు.. కారు ఆగకుండా వేగంతో కొద్దిదూరం వెళ్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మండపాన్ని బలంగా ఢీకొని ఆగింది. ఈ ప్రమాదంలో పురిటిగడ్డ పీహెచ్ సి హెల్త్ సూపర్వైజర్ గా పనిచేస్తున్న నాగాయలంకకు చెందిన నందిగామ కమలాకరరావు (60) కారుబానెట్ పైపడి అక్కడికక్కడే మృతిచెందారు. ద్విచక్ర వాహనంపై వెళుతున్న గెల్లి రాధాకృష్ణ., వృద్ధురాలు కూతాడి నాగమల్లేశ్వరి, ఆమె మనమరాలు కూతాడి జెనీలియాకు గాయాలు కావడంతో వారిని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కారు నడిపిన వ్యక్తి స్థానిక పొట్టిశ్రీరాములు వీధిలోని వాటర్ప్లాంట్ నిర్వాహకుడు శ్రీనివాస రావుగా స్థానికులు చెబుతున్నారు. పోలీసులు కారును సీజ్ చేశారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతుడు కమలాకరరావు

రంగనాథ్‌కు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డకు చెందిన ప్రముఖ న్యాయవాది కీర్తిశేషులు తూమాటి రంగనాథ్ 36వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. రంగనాథ్ స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఆయన కుటుంబ సభ్యులు తూమాటి కామేశ్వరరావు, తూమాటి. లక్ష్మణరావు, సింహాద్రి రామనాథ్ బాబు, పర్చూ రి. రాఘవేంద్రరావు, సామర్ల రాముడు, తదితరులు పాల్గొన్నారు.

ధనేకుల కళాశాలలో ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు : ధనేకుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలో ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆధునిక, పరిశ్రమకు అనుగుణమైన సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో క్యూఎన్ఎక్స్ ప్రోగ్రామింగ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈసీఈ విభాగాధిపతి డా.వంశీ కష్ణ మాట్లాడుతూ ఈ ల్యాబ్ జాతీయ విద్యా విధానం2020కు అనుగుణంగా అనుభవాత్మక, పరిశ్రమ సమన్వయంతో కూడిన నైపుణ్యాధారిత విద్యను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఆటోమోటివ్ మరియు ఎంబెడెడ్ సిస్టమ్స్ వంటి రియల్‌టైమ్ టెక్నాలజీలపై విద్యార్థులు ప్రత్యక్ష అనుభవం పొందే అవకాశం ఈ ల్యాబ్ ద్వారా కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాకూర్, ధనేకుల భవాని ప్రసాద్, కార్యదర్శి, కరెస్పాండెంట్, డీకేఆర్‌కే రవిప్రసాద్, డైరెక్టర్, ప్రిన్సిపాల్ డా.రవి కడియాల, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫైనల్‌కు గుడివాడ టీమ్

ప్రజాశక్తి - గుడివాడ : గత మూడు రోజులుగా జరుగుతున్న గుడివాడ డివిజన్ టీచర్స్ క్రికెట్ టోర్నీలో సోమవారం సెమీఫైనల్లో పెదపారుపూడి మండలంపై గుడివాడ మండలం ఘన విజయం సాధించి ఫైనల్‌కి చేరింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కి దిగిన పెదపారుపూడి మండలం టీమ్ ప్రారంభం నుండి వికెట్లను కోల్పోకుండా మంచి బ్యాటింగ్‌తో 15 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి 122 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గుడివాడ టీమ్ ఓపెనర్ సతీష్ (64), రాములు బౌండరీలతో శుభారంభాన్ని ఇచ్చారు. 12.2 ఓవర్లలోనే టార్గెట్‌ను పూర్తి చేశారు. ఫైనల్‌లో గుడివాడ మండలం, ఇప్పటికే ఫైనల్‌కి చేరుకున్న గుడ్లవల్లేరు మండలంతో తలపడునుంది.

వాడవాడలా ఎగిరిన కార్మిక జెండా

విజయవాడ : డిసెంబర్ 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగునున్న సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా సిఐటియు జెండాను కార్మికులు ఆవిష్కరించారు. లేబర్ కోడ్‌లకు, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా వారు వెల్లడించారు.విజయవాడలో ముఠా, హకర్స్, షాప్, ఆశా, అంగన్వాడీ, బిల్డింగ్, ఆటో, మున్సిపల్, కె.డి.ఎల్.ఓ యూనియన్‌ల ఆధ్వర్యంలో 15 చోట్ల జెండా ఆవిష్కరణలు జరిగాయి. గవర్నర్ పేట, అలీ బేగ్ స్ట్రీట్, బీసెంట్ రోడ్డు, మ్యూజియం రోడ్డు, పలు ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దోనేపూడి. కాశీనాథ్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కే.దుర్గారావు మాట్లాడుతూ... ఉద్యోగ, కార్మిక సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.కమల, నగర అధ్యక్షులు సుధాకర్, నగర కార్యదర్శులు వై.సుబ్బారావు, ఎం.సోమేశ్వరరావు, ముఠా వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షు, కార్యదర్శులు ఎం.సీతారాములు, ఎం,బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు. గుణదల కమిటీ కార్మికుల అడ్డా వద్ద విజయవాడ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ తూర్పు నగర కమిటీ ఉపాధ్యక్షులు కోటిపల్లి రాజేష్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి రాజు మాట్లాడుతూ సిఐటియు మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

విజయవాడ తూర్పు నియోజకవర్గం పరిధిలోని రాణిగారితోట సిఐటియు జిల్లా కార్యాలయం, గుంటూరు బాపనయ్యనగర్ రోడ్డు, 22వ డివిజన్ స్వర్గపురి ఆటో స్టాండ్, గుణదలలోని ఎపి మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార న్యాయ స్థలం తదితర ప్రాంతాల్లో సిఐటియు జెండా ఆవిష్కరణలు జరిగాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సిఐటియు తూర్పు నగర నాయకులు పుప్పాల కృష్ణ, టి.చంద్రశేఖర్ కేంద్రంలోని మోడీ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో సిఐటియు జిల్లా నాయకులు ఎంఎన్ పాత్రుడు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, పాల్గొన్నారు.

30 మంది కార్మికులు సిఐటియులో చేరిక

కృష్ణలంక 22వ డివిజన్ సిఐటియు అనుబంధ బిల్డింగ్‌వర్కర్స్ యూనియన్‌లో 30 మంది కార్మికులు చేరారు. సిఐటియు నగర నాయకులు పుప్పాల కృష్ణ, తాపీ మేస్త్రీ వెంకటేశ్వరరావు నేతృత్వంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్‌లోకి కార్మికులను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బత్తుల చిన్నారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

కంచికచర్ల : కంచికచర్లలో జెండా ఆవిష్కరణ అనంతరం ఆటో, భవన నిర్మాణ కార్మికులతో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ సిఐటియు మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కంచికచర్ల మండలం కన్వీనర్ బెజ్జం భూషణం, భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు

మైలవరం : మైలవరం మండల కేంద్రంలో సిఐటియు, పంచాయతీ కార్యాలయం వద్ద సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సుధాకర్, సిఐటియు మండల సభ్యులు పి జ్యోతి, సిహెచ్ శారద, ఆర్ఆర్వి పుష్పకుమారి, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రరావు, అంబటి శివ, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు తిరుపతిరావు, వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

నందిగామ : నందిగామ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఆవిష్కరణ చేశారు. తిరుమలగిరి గ్యాస్ ఏజెన్సీ వర్కర్ యూనియన్ అధ్యక్షులు బెల్లంకొండ నాగేశ్వరావు గ్యాస్ కంపెనీ వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె కళ్యాణ్, సయ్యద్ ఖాసీం,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి దసవరపు సైదా, తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేట : విస్సన్నపేటలో వాడవాడనా సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. విస్సన్నపేట గాంధీ బొమ్మ సెంటర్లో సిఐటియు జెండాను సిఐటియు మండల కన్వీనర్ ఆకుల శ్రీనివాసరావు ఎగరవేశారు. విస్సన్నపేట బీసీ కాలనీలో సిఐటియు మండల కో కన్వీనర్ చిలకమ్మ, విస్సన్నపేట రెండో సచివాలయం పరిధిలో జెండాను నక్క తిరుపతమ్మ, కొత్తపేట ఏరియాలో సుహాసిని సిఐటియు జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు, మేకల జ్ఞానరత్నం ఎస్కే భాషా, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో సిఐటియు జెండా ఆవిష్కరణలో మాట్లాడుతున్న కాశీనాథ్, కె దుర్గారావు

నందిగామలో..

విజయవాడ గుణదలలో..

విస్సన్నపేటలో..

మైలవరంలో

పొట్టి శ్రీరాములు చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రను అన్ని పాఠ్యపుస్తకాలలో పాఠ్యాంశంగా చేర్చాలని పలువురు ఆర్యవైశ్య నాయకులు కోరారు. సోమవారం శ్రీ వాసవి ఫౌండేషన్, ఆర్యవైశ్య సంఘాలు ఆధ్వర్యంలో పాతబస్తీ సామరంగం చౌక్ లో పొట్టి శ్రీరాములు 74వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, ఆర్యవైశ్య ప్రముఖులు, పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీ వాసవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వివికె. నరసింహారావు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడిన తెలుగు వ్యక్తిగా పొట్టి శ్రీరాములు చరిత్ర పుటలలో నిలిచారని గుర్తు చేశారు. టిడిపి వాణిజ్య విభాగం నేత సోలంకి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం కార్యక్రమాన్ని అధికార పూర్వకంగా నిర్వహిస్తూ ఆ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ రాంపిళ్ల శ్రీనివాసరావు,వాసవి క్లబ్ గవర్నర్ కే ఎల్ వి. సతీష్ పాల్గొన్నారు.

అన్న ప్రసాదం వితరణ

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : 41 రోజులపాటు కఠోర దీక్షలు చేసిన అయ్యప్ప,శివయ్య,భవానీ మాలదారుల ఇరుముడి దారణ సందర్భంగా అన్న వితరణ నిర్వహించారు. చిట్టి నగర్ కలర్ హాస్పిటల్ సమీపంలో దుర్గమ్మ వారి ఆలయం వద్ద 3వేల మందికి అన్నప్రసాద పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీడీపీ నగర ఉపాధ్యక్షులు గుర్రంకొండ, 46, 47 డివిజన్టీడీపీ అధ్యక్షులు పోతినేడి లోకేశ్,నాగోతి రామారావు పాల్గొని అన్న వితరణ చేపట్టారు. కార్యక్రమంలో నిర్వహకులు పెద్ది నూకరాజు, పర్లా భోగేశ్వరరావు, పోతీన వెంకట్రావు, ఎల్లంకి భవాని, సుందర్ సంతోష్, పోతీన సాయి, బక్త బృందం పాల్గొన్నారు.

21న విశిష్ట సేవా ఉత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : డిసెంబర్ 21న విశిష్ట సేవా మహోత్సవం నిర్వహిస్తున్నట్లు చాంబర్ ఆఫ్ రియల్టర్స్ అండ్ బిల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అత్తలూరి నాగమల్లేశ్వరరావు అధ్యక్షుడు సారేపల్లి శరత్ తెలిపారు. తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగే ఈ సేవా మమోత్సవంలో 100 మంది మార్గదర్శలను విశిష్ట అవార్డులతో సత్కరిస్తామని చెప్పారు. గురునానాక్ నగర్‌లోని ఎంపీ కేసినేని శివనాథ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చాంబర్ ఆఫ్ రియల్టర్స్ అండ్ బిల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అత్తలూరి నాగమల్లేశ్వరరావు అధ్యక్షుడు సారేపల్లి శరత్ తదితరులు మాట్లాడుతూ 21న విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళ క్షేత్రంలో జరిగే సేవా మహెూత్సవంలో మంత్రులతో పాటు సినీ నటుడు సుమన్, యాంకర్ సుమ తదితరులు పాల్గొంటారని వివరించారు. సీఎం చంద్రబాబు పేదరిక నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలకు తమ వంతుగా 100 మంది మార్గదర్శలను సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ విశ్వనాథ్, త్రిశూల్ బసవేశ్వర రావు ,రేఖ రాణి ,కుమారి తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ఎఫ్టానిక్స్ వార్షికోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ : ప్రముఖ డీప్ టెక్నాలజీ సంస్థల్లో ఒకటైన ఎఫ్టానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ 40వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం సి.కె.కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి రామకృష్ణ మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాల కాలంలో ఎఫ్టానిక్స్ సుమారు రూ.1700 కోట్ల సమష్టి ఆదాయాన్ని సాధించిందని తెలిపారు. సంస్థ అభివృద్ధి చేసిన అన్ని ప్రధాన ఉత్పత్తులు, టెక్నాలజీ ఫ్లాట్ ఫోరంలు పూర్తిగా దేశీయంగా రూపొందించినట్లు పేర్కొన్నారు. వీటి ద్వారా రైల్వే వంటి కీలక రంగాల్లో దిగుమతి సాంకేతికతపై భారత్ ఆధారపడటం గణనీయంగా తగ్గిందన్నారు. సంస్థ చీఫ్ ఇంజనీర్ సాంబిరెడ్డి మాట్లాడుతూ ఎఫ్టానిక్స్ అభివద్ధి చేసిన డేటా లాగర్ సిగ్నలింగ్ వ్యవస్థ నుండి అధిక స్పష్టతతో డేటాను సేకరించి ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఏమి జరిగింది, ఎందుకు జరిగింది, ఏ చర్య తీసుకోవాలో అనే విషయాన్ని స్పష్టమైన సమాచారం అందిస్తున్నామని తెలిపారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి -విజయవాడ సిటీ :విజయవాడ కష్ణా మిల్క్ యూనియన్ ఫ్యాక్టరీ ఆవరణ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం జరిగిన ఈ వేడుకలలో కష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, పాస్టర్ సి.హెచ్ బాబురావు తోపాటు ఉద్యోగుల వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా యిఔష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పాడి రైతులు, వినియోగదారులు, సమితి సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు.

డ్రైవర్ సెన్సిటైజేషన్ ట్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రభుత్వ రవాణా శాఖ, భారత్కేర్స్ భాగస్వామ్యంతో డియాజియో ఇండియా విజయవాడలోని ప్రాంతీయ రవాణా కార్యాలయం (ఆర్డీఓ)లో 'రాంగ్ సైడ్ ఆఫ్ ది రోడ్స (డబ్ల్యుఎస్ఓటీఆర్) కార్యక్రమం కింద తమ నూతన డ్రైవర్ సెన్సిటైజేషన్ ట్యాబ్ ప్రారంభించిందని సంస్థ ప్రతినిధి జె.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ (రోడ్డు భద్రత) మీరా ప్రసాద్ అధ్యక్షత వహించారని తెలిపారు. రోడ్డు భద్రత, బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించాలనే డియాజియో ఇండియా లక్ష్యంలో ఈ ప్రారంభం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. డియాజియో ఇండియా 'స్పిరిట్ ఆఫ్ ప్రోగ్రెస్' ఇఎస్‌టికార్యాచరణ ప్రణాళికతో అనుసంధానించబడిన 'రాంగ్ సైడ్ ఆఫ్ ది రోడ్' అనేది విద్య-ఆధారిత, ప్రవర్తనా పరమైన మార్పు కార్యక్రమమని తెలిపారు, ఇది మద్యం సేవించి వాహనం నడిపే సమస్య పరిష్కరించడానికి డిజిటల్ సాధనాలను ఉపయోగిస్తుందని వెల్లడించారు.

పేదలకు తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి- విజయవాడ సిటీ:మున్సిపల్ కార్పొరేషన్ మాజీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, టీడీపీ నాయకుడు గుండారపు హరిబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యాధరపురంలోని హరిబాబు కార్యాలయంలో పార్టీ నాయకుల సమక్షంలో హరిబాబు బర్త్డే కేక్‌ను కట్ చేశారు. అనంతరం పేదలకు జీవనోపాధికోసం తోపుడు బళ్లను అందచేశారు. పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , నూర్ బాషా సంఘం కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా ల చేతుల మీదుగా తోపుడు బళ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బుద్దా వెంకన్న, బొప్పన భవకుమార్, 42వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ రేగళ్ల లక్ష్మణరావు, టిడిపి మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల సిఐటియు జెండా ఆవిష్కరణలు

బందరులో...

గన్నవరంలో...

కంకిపాడులో..

ప్రజాశక్తి-మొవ్వ : విశాఖపట్నంలో సిఐటియు అఖిలభారత 18 వ మహాసభలు డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు జరుగుతాయని, వాటిని జయప్రదం చేయాలని కోరుతూ మొవ్వ మండలంలోని అవురుపూడిలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బిల్డింగ్ నాయకులు ఏనుగు శ్రీనివాసరావు (కొండా), మొవ్వ మండల కేంద్రంలో ఆటో స్టాండ్ వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు, ప్లాట్ రిక్షా స్టాండ్ వద్ద శీలం కాటయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ముఠా వర్కర్స్ నాయకులు రమేష్, ప్రసాద్ ,నాంచారయ్య , సిఐటియు మండల నాయకులు కొడాలి శ్రీనివాస్, బిల్డింగ్ నాయకులు గోపి, శ్రీనివాసరావు, సాయి, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రసాద్, జయమ్మ, ఎల్లమ్మ, ఆశా వర్కర్స్ మండల నాయకులు గోవాడ దేవామణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-చల్లపల్లి** : సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ మహమ్మద్ కరీముల్లా ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బస్ స్టేషన్ సమీపంలో ది కష్ణాజిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ రేపల్లె ఆటో పాయింట్ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం గోడపత్రికలను ఆవిష్కరించారు. సీనియర్ ఆటో కార్మికులు లింగంశెట్టి పూర్ణచంద్రరావు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకారామచంద్రరావు, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రావుల దావీదు, సంసోను, సాలా శివకుమార్, జంపాల శ్రీనివాసరావు, వాసన వీరబాబు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.అలాగే స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద చల్లపల్లి సెక్టార్ లీడర్ సిహెచ్ గంగాభవాని పతకాన్ని ఆవిష్కరించారు. అంగన్వాడి వర్కర్ కె ఈశ్వరి, సహాయకురాలు ఇందిరా, పంచాయతీ వాటర్ వర్కర్ నలుకుర్తి బసవయ్య, కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు లంకపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు. **పజాశక్తి-గన్నవరం** : గన్నవరం మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో మండల నాయకురాలు మామిడి నాగమణి జెండా ఎగరవేసారు. ఈసందర్భంగా సిఐటియు గన్నవరం మండల కన్వీనర్ బెజవాడ తాతబ్బాయి మాట్లాడుతూ జనవరి 4న జరిగే బహిరంగ సభలో అధిక సంఖ్యలో కార్మికులు హాజరై జయప్రదం చేయాలన్నారు. పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మామిడి గణేష్, ముఠా వర్కర్ సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బి.మరియదాసు, మోటమర్రి, నాగ బ్రహ్మాచారి, పఠాన్ సర్దార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నంఅర్బన్** : మచిలీపట్నంలో అంగన్‌వాడి, బిల్డింగ్, ఆటో యూనియన్ కేంద్రాలలో సిఐటియు జండాలు ఎగురవేశారు. ఈసందర్భంగా సిహెచ్ జయరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజేపి ప్రభుత్వం కార్మక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేస్తామని ప్రకటించడం కార్మికులను పెట్టుబడి దారులకు బానిసలు గా మార్చుటమేనని అన్నారు. అంగన్వాడీ జిల్లా కార్యదర్శి. ఎ రమాదేవి, నాంచారమ్మ, వెంకటేశ్వర రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రాజనాల సురేష్ ,కంచర్లపల్లి వేణుగోపాలరావు, కే వేంకటేశ్వరరావు, చి హెచ్ నాంచారమ్మ, అంగన్వాడీ ప్రసాద్ నాగరాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లి సిఐటియు కార్యాలయంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కస్తూరి జెండా ఆవిష్కరించారు. సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నాయకులు లింకదాసుల అజయ్ ఘోష్, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు, కొమ్మలపాటి రవి, ఆకులూరి వెంకటేశ్వరరావు, కాగిత శ్రీనివాసరావు, అబ్దుల్ సాహిద్, తదితరులు పాల్గొన్నారు **ప్రజాశక్తి-కంకిపాడు** : యనమనకుదురు, పోరంకి సెంటర్లో సిఐటియు జెండా ఆవిష్కరణలు చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే కాసిం, సిఐటియు పెనమలూరు మండల కన్వీనర్ వై ప్రసన్న, తాడిగడప మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు వై సరళ, మేరీ కుమారి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యనారాయణ, బిక్షాలు, రోజా, రజిని తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-పామర్రు** : సిఐటియు 18వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పామర్రు పట్టణంలో పలుచోట్ల సిఐటియు జెండాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఒడుగు గంగాధర్ ప్రసాద్.వేము పెదబాబు,ఇంటి రాజు, మన్నే శ్రీనివాసరావు,ఓరుగంటి బాబురావు, సత్యనారాయణ తాపీ మేస్త్రి,ముళ్ళపూడి జ్యోతి బస్సు, మరియు బిల్డింగ్ కార్మికులు ఆటో కార్మికులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : స్థానిక ఆటోనగర్, రైల్వేగూడ్స్ షెడ్డు, సిఐటియు కార్యాలయం, బాపూజీ నగర్, కొత్త మున్సిపల్ కార్యాలయం సెంటర్లలో సోమవారం జరిగిన పతాకావిష్కరణలలో సి.ఐ.టి.యు. కష్ణాజిల్లా ఉపాధ్యక్షులు ఆర్.సి.పి. రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రజని, సురేంద్ర, లక్ష్మణరావు, కోటేశ్వరరావు, ఎస్సయ్య, కార్మికులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణకు మిల్లర్లు సహకరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణకు అవసరమైన వాహనా లను, గోతం సంచులను సమకూర్చి అన్ని విధాల సహకరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మిల్లర్లను కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం హాలులో సంయుక్త కలెక్టర్ ఎం. నవీన్ తో కలిసి జిల్లాలోని మిల్లుల యజమానులతో ధాన్యం సేకరణ పై సమావేశం నిర్వహిం చి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈసారి జిల్లాలో అత్యధికంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా 149 కంబైన్డ్ హార్వెస్టర్లు వరి కోతలు కోయడంతో ఎక్కువగా ఒకేసారి ధాన్యం సేకరణ చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం పెద్ద ఎత్తున గోనెసంచులను, వాహనాలను సమకూర్చినప్పటికీ సరిపోవడం లేదన్నారు. మిల్లర్లు వారి వద్ద ఉన్న గోనెసంచులను, వాహనాలను కూడా కావలసినంతగా సమకూర్చి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సహకరించాలన్నారు. జిల్లాలో 75 శాతం వరి కోతలు పూర్తయ్యాయన్నారు. ప్రస్తుతము 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉందన్నారు. ఆ ధాన్యాన్ని తీసుకొనుటకు మిల్లర్లందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రైతులు కోత కోసిన వెంటనే ధాన్యాన్ని తీసుకొస్తున్నారని దానిని బాగా ఆరబెట్టుకునేందుకు వీలుగా మిల్లర్ల వద్ద ఉన్న డ్రైయర్లను వినియోగించుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శివరాం ప్రసాద్, జిల్లా మిల్లర్ల సంఘం అధ్యక్షులు వీరయ్య, పలువురు మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

స్వర్ణవాహినిని వరించిన స్వర్ణ పతకాలు

ప్రజాశక్తి-పామర్రు: పామర్రు మండల పరిధిలోని కురుమద్దాలి ఎంపీయుపి స్కూల్లో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న దండే స్వర్ణ వాహినిని ఒకేసారి నాలుగు పతకాలు వరించాయి. ఈనెల 13,14 తేదీలలో గుంటూరు జిల్లా యస్ ఎన్ గవర్నమెంట్ హై స్కూల్‌లో నిర్వహించిన 45వ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ మాస్టర్ ఛాంపియన్షిప్ 2025 పోటీలలో స్వర్ణ వాహిని షాట్ పుట్, హేమర్ త్రోలో రెండు బంగారు పతకాలు సాధించారు. అదేవిధంగా లాంగ్ జంప్, రన్నింగ్‌లో రెండు వెండి పతకాలు సాధించారు. ఆమె విజయం పట్ల పామర్రు మండలం సిఐటియు కమిటీ అభినందనలు తెలిపింది.

ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉషారామా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నారయ్య అప్పారావుపేటలో నిర్వహిస్తున్న వారోత్సవాల ప్రత్యేక శిబిరంలో ఆదివారం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, వాలంటీర్లు "ప్లాస్టిక్ రహిత సమాజం ఆరోగ్యకరమైన భవిష్యత్" నినాదంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్లాస్టిక్, ముఖ్యంగా సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వాడకం వల్ల పర్యా వరణం, జంతువులు, మానవ ఆరోగ్యంపై ఏవిధమైన ప్రతికూల ప్రభావాలు ఉంటాయో వివరిం చారు. తరువాత వాలం టీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ప్లాస్టిక్ సంచులకు బదులుగా గుడ్డ లేదా జ్యూట్ బ్యాగ్లు వాడాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను విడిగా వేరు చేసి పారవేయాలని వివరించారు.

వైద్యకళాశాలల ప్రైవేటీకరణపై వైసిపి ర్యాలీ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మంచి సంకల్పంతో ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు వైద్య విద్య చదువుకోవాలని మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు ప్రారంభిస్తే, వాటిని అభివద్ధి చేయలేని ప్రభుత్వం ప్రవేటు చేతుల్లో పెట్టడం తగదని రాష్ట్ర మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పేర్ని నాని పేర్కొన్నారు. సోమవారం మచిలీపట్నంలోని వైసీపీ కార్యాలయం దగ్గర నుంచి కోనేరు సెంటర్ వరకు ప్రజా ఉద్యమం పేరుతో భారీ ర్యాలీ నిర్వహించారు. మెడికల్ కళాశాలలో పి పి పి విధానాన్ని వ్యతిరేకిస్తూ సేకరించిన కోటి సంతకాల ప్రతులను వైసీపీ కేంద్ర కార్యాలయానికి పంపించారు. సందర్భంగా నాని మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి సంపూర్ణ మద్దతుతో సేకరించిన కోటి సంతకాల ప్రతులు ఈనెల 18వ తేదీన గవర్నర్‌కి అందిస్తా మన్నారు. ఏళ్ల తరబడి రాజకీయ అనుభవం, అంతకుముందు ముఖ్యమంత్రిగా చేసిన అనుభవం లేకున్నా జగన్ సంకల్పబలం గట్టిది కాబట్టే పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించే మార్గాన్ని సుగమం చేశారన్నారు. అట్లాంటి వైద్య కళాశాలలను కార్పొరేట్ వ్యక్తులకు అప్పగిస్తే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామన్నారు. పిపిపి విధానాల నుంచి ప్రభుత్వం వెనక్కి తగ్గాలని డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక, అవనిగడ్డ నియోజవర్గ మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, జిల్లాలోని మాజీ శాసనసభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

పల్స్‌పోలియో వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : చిన్నారుల బంగారు భవిష్యత్తు కోసం పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ చాంబర్‌లో ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి రూపొందించిన వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా పోలియో చుక్కలు వేయించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ పి. యుగంధర్, డిఐఓ డాక్టర్ ప్రేమ చంద్, పిఓఎన్నిడి డాక్టర్ హిమబిందు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నూతన కార్యదర్శులు విధుల్లో చేరిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామ పంచాయతి కార్యదర్శిగా పని చేయుచున్న పామర్తి శివ నాగ మల్లేశ్వరరావు ప్రమోషన్ ద్వారా పెంజెండ్ర గ్రామ పంచాయతీలో విధులలో చేరారు. ముదినేపల్లి మండలం వడాలి గ్రామ పంచా యతి కార్యదర్శిగా పని చేస్తున్న శ్యామ్ సుందర్ ప్రమోషన్‌లో భాగంగా అంగలూరు గ్రామ పంచాయతీలో కార్యదర్శిగా ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ సమక్షంలో విధులలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ పి.బలరాం, డెప్యూటీ ఎంపీడీవోలు వి.ఎలీషారావు, అంజనాదేవి, కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు, రఘు, రాజేంద్ర, భాగ్యరాజు, బలగం వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మేలు చేయడమే లక్ష్యం : బండి రామకృష్ణ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : డీసీఎంఎస్ పరిధిలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు వివరాలు, రైతులకు పిఏసిఎస్ ద్వారా అందిస్తున్న ఎరువుల వివరాల గురించి సోమవారం సొసైటీ కార్యాలయంలో అధికారులను ఆ సంస్థ చైర్మన్ బండి రామకృష్ణ అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ సొసైటీ ద్వారా జరిగిన వ్యాపార లావాదేవీలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డీసీఎంఎస్ పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాల ఆక్రమణలను తొలగించి స్వాధీన పరుచుకుని రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశామని అనుమతులు రాగానే ఖాళీ స్థలాలను గోడౌన్లుగా, కళ్యాణ మండపాలుగా తీర్చిదిద్ది డిసిఎంఎస్ ఆదాయ వనరులు పెంచుతామన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు అతి తక్కువ ధరకు లభ్యమయ్యేలా ఉమ్మడి కష్ణా జిల్లా వ్యాప్తంగా కోఆపరేటివ్ మార్కెట్ సొసైటీ పరిధిలో నూతన దుకాణాల అనుమతి కొరకు ప్రభుత్వానికి నివేదిక పంపామని, అనుమతులు రాగానే అన్నదాతకు మేలు జరిగేలా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు బిజినెస్ మేనేజర్ యు.వి.ప్రసాద్ రావు, మేనేజర్ ఆర్.రమేశ్ బాబు, (ఓ ఎస్ డి)వి.సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు చిరంజీవికి నేషనల్ బోర్డ్ సర్టిఫికెట్

ప్రజాశక్తి-వత్సవాయి : వత్సవాయి మండలం మంగొల్లు గ్రామానికి చెందిన ప్రముఖ గణిత ఉపాధ్యాయులు నంబూరి చిరంజీవి అమెరికాలో ఉపాధ్యాయులకు లభించే అత్యున్నతమైన నేషనల్ బోర్డ్ సర్టిఫికేషన్ సాధించడం గర్వకారణమని మాజీ మంత్రి, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అభినందించారు. తొలి తెలుగు వ్యక్తిగా, తొలి భారతీయుడిగా ఈ ప్రతిష్టాత్మక సర్టిఫికేషన్ పొందడం ద్వారా నంబూరి చిరంజీవి అంతర్జాతీయ స్థాయిలో తెలుగు వారి ప్రతిభను చాటిచెప్పారని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

పౌష్టికాహారం పంపిణీ

విజయవాడ : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో నీ తోడు మానసిక వికాస్ కేంద్రంలో ఎస్టీ కమ్యూనిటీకి చెందిన పిల్లలకు పోషకాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలను గుర్తించి, వారికి పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ తంబి జోసెఫ్ హాజరై మాట్లాడుతూ.. పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడం వలన వారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారని, తద్వారా మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. ప్రోగ్రాం మేనేజర్ ఎండి వసంత మేడం మాట్లాడుతూ.. ప్రతినెల పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

సిఆర్‌ఎంటిల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-మైలవరం

సిఆర్‌ఎంటిల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆ సంఘం నాయకులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని విజయవాడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సిఆర్‌ఎం టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బుద్దారపు గోపాలరావు మాట్లాడుతూ సిఆర్‌ఎంటిల అర్హతల ఆధారంగా వేతనాలు పెంచాలని, డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వాలని, ఖాళీగా ఉన్న పోస్టులకు నూతన నియామకాలు చేపట్టాలని, సిఆర్‌ఎంటిల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అమరజీవి త్యాగం చిరస్మరణీయం

పొట్టి శ్రీరాములు వర్ధంతిలో ప్రముఖులు

విజయవాడ : తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కోరుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం చాలా గొప్పదని, ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాముల త్యాగనిరతిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులు పొట్టి శ్రీరాములుకు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి చంద్రశేఖర్, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణ మూర్తి కార్పొరేషన్ సిబ్బందితో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసిఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు. బెజవాడ బార్ అసోసియేషన్‌లో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి న్యాయవాదులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ కె బాష, సీనియర్ న్యాయవాదులు సుంకర రాజేంద్ర ప్రసాద్ (ఎస్‌ఆర్‌పి), గవర్నింగ్ బాడీ సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. విజయవాడ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో సిపి ఎస్.వి.రాజ శేఖర బాబు, పోలీస్ అధికారులు ఘనంగా నివాళి అర్పించారు.

వీరులపాడు : వీరులపాడు మండలం జుజ్జూరులో ఆర్యవైశ్య సంఘం, వాసవి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పబ్బతి రామకృష్ణ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు నిస్వార్ధ త్యాగం తెలుగువారి ఆకాంక్షల సాధనలో చిరస్మరణీయంగా నిలిచిపోయిందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం కోశాధికారి దూపుగుంట్ల శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షుడు పమిడిమర్రి జగన్మోహన్ రావు, పబ్బతి రాజా, అమర మోహన్‌రావు, పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు :** పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వి.సుబ్బారావు, మండల విద్యాధికారి డి.రవీందర్ పాల్గొన్నారు. **వత్సవాయి :** మండల కేంద్రమైన వత్సవాయిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు, మండల సంఘం అధ్యక్షులు పోలా పూర్ణచంద్రరావు గుర్రం మోహన్ రావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

తిరువూరు : అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ప్రభుత్వ పాఠశాలలో, కార్యాలయాలలో ఘనంగా సోమవారం నిర్వహించారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో కె.మాధు రి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు, లక్ష్మీపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం హరికృష్ణ శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

పొట్టి శ్రీరాములుకు నివాళులర్పిస్తున్న కలెక్టర్

పెనుగంచిప్రోలులో..

వీరులపాడులో..

విజయవాడలో నివాళులర్పిస్తున్న లాయర్లు

కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా 4వ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.ముక్తేశ్వరరావు, ఏ.నరసింహా రావు తెలిపారు. పట్టణంలోని టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో యుటిఎఫ్ జగ్గయ్యపేట మండల కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఈ నెల 21వ తేదీన తిరువూరులో జరిగే యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా 4వ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశంలో జి.ముక్తేశ్వరరావు, ఏ.నరసింహారావు మాట్లాడుతూ తిరువూరులో జరిగే జిల్లా కౌన్సిల్ సమావేశాలకు జగ్గయ్యపేట మండలం నుండి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జె సుధానంద్, జిల్లా సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య మాట్లాడుతూ.. ఈ సమావేశంలో విద్యారంగా పరిణామాల మీద చర్చ, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు, పి.ఆర్.సి, ఐఆర్, బోధనేతర పనులు తదితర సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునీర్ బాషా, గంగాధరరావు, సిహెచ్‌ఎస్‌ఎన్ మూర్తి, ఎల్‌ఎండి నాయక్, పరమేశ్వర రావు, రత్న ప్రసాద్ పాల్గొన్నారు.

సిహెచ్‌సి అభివృద్ధికి చర్యలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని సిహెచ్‌సి జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఆసుపత్రి అభివద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆసుపత్రిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే రాజగోపాల్ చర్చించారు. ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు (ఎక్విప్మెంట్), పరీక్షలు (టెస్టులు) సమకూర్చే అంశంపై కమిటీ సభ్యులతో చర్చించి, అవసరమైతే సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద డొనేషన్లు సమీకరించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ అభివద్ధి కమిటీ సభ్యులు యలమంచిలి వెంకటలక్ష్మీ, పద్మనాభుని కుటుంబరావు, గుడిసె నాగేశ్వరరావు మరియు హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

రహదారి అధ్వానం

ప్రజాశక్తి-వత్సవాయి :వత్సవాయి మండల పరిషత్ కార్యాలయం రహదారి అధ్వానంగా మారింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు సైతం ఈ రహదారి గుండా మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లాలంటే నరకయాతన పడుతున్నారు. మండలంలో 25 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. దాంట్లో మేజర్ పంచాయతీలు వత్సవాయి, భీమవరం, మంగళ్ళు, ఖమ్మంపాడు, పోలంపల్లి తదితర గ్రామాలు ఉన్నాయి.12 మంది ఎంపీటీసీలు ఓ కో ఆప్షన్ నెంబర్ పని చేస్తున్నారు. మండల పరిషత్తు 43 సంవత్సరాలైనా సెల్లకలు వైరా రహదారి నుండి మండల పరిషత్ కార్యాలయానికి అర కిలో మీటర్ కూడా దూరం లేదు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎంపీపీలు సైతం మారుతున్న అధికారాలు చేపడుతున్న, ప్రతిపక్షంలో ఉన్న మండల పరిషత్ కార్యాలయానికి అర కిలోమీటర్ దూరంలో ఉన్న సిమెంట్ రోడ్డు వేద్దామని ఏ అధికారి కూడా పట్టీ పట్టినట్టుగా వదిలేస్తున్నారు. వర్షాకాలంలో గుంటలు పడి నడిచి పోవాలంటే అధికారులు పాలు ఇబ్బందులు గురవుతున్నారు. అదే మండల పరిషత్ కార్యాలయంలో గహ నిర్మాణ శాఖ, ఉపాధి హామీ పథకం, దీంతోపాటు మండల పరిషత్ కార్యాలయం ఉంది ఈ మూడు డిపార్ట్మెంట్లో సిబ్బందులు మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లాలంటే ఈ రహదారిగుంట అని వెళు న్నారు. అధికారులు పట్టి పట్టినట్టుగా వదిలేయడంతో ప్రజలకు మండల పరిషత్ కార్యాలయం ఎక్కడ అనే ప్రశ్న వస్తుంది గతంలో మండల పరిషత్‌కి నిధులు వస్తే ఎంపీపీ ద్వారా ఆ గ్రామాలకు సిమ్మెంటు రోడ్డు డ్రైనేజీల నిర్మాణం కోసం కేటాయించేవారు. కానీ గత ఐదు సంవత్సరాల నుండి మండల పరిషత్ కార్యాలయానికి ఏ ప్రజాప్రతినిధి కూడా కన్నెత్తి చూడటం లేదు. నిధులు అడుగుదామన్నా ప్రభుత్వం నుంచి రావటం లేదని అధికారులు పేర్కొంటున్నారు. ఇంకో నాలుగు సంవత్సరాలు పాటు ఇలాగే కొనసాగితే మండల కేంద్రాల్లో మండల పరిషత్ కార్యాలయం ఉందా లేదా అని ప్రశ్నించుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధి స్పందించి మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే రహదారికి సిమెంట్ రోడ్డు వేయాలని మండల ప్రజలకు వాడుతున్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-మొవ్వ : విద్యార్థులు చదువు తో పాటు సాంస్కృతిక కళలను, ఆటలను పట్టుదలతో నేర్చుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. మొవ్వ మండలం పెదపూడి జిమ్ ప్రాంగణంలో కూచిపూడి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు రెండు రోజుల పాటు నిర్వహించే కబడ్డీ, టగ్ ఆఫ్ వార్ పోటీలను సోమవారం ప్రారంభించి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి ఒక్కరికి బాల్యం ఎంతో అమూల్యమైనదని ఈ వయసులో ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి పెట్టాలని పేర్కొంటూ భవిష్యత్తును చెడగొట్టే సెల్ఫోన్, సినిమాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. పోటీల కన్వీనర్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, అధ్యక్ష కార్యదర్శులు జొన్నలగడ్డ హనుమకుమార్, బీ.హెచ్.వెంకట రామశేష సాయి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు కొండవీటి అమరబాలేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య పాల్గొన్నారు.

ఎంవి కృష్ణారావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : సేవా భావంతో ఖ్యాతి గడించిన మహోన్నత వ్యక్తి ఎంవి కృష్ణారావు అని లంకమ్మ అమ్మవారి టెంపుల్ చైర్మన్ అన్నపురెడ్డి వెంకటస్వామి అన్నారు. మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకల సందర్భంగా సోమవారం అవనిగడ్డ వంతెన సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి వెంకట స్వామి, ట్రస్ట్ సభ్యులు తుర్లపాటి రామ్మోహన్రావు, యాసం. లంకమ్మ, మతి శివ పార్వతి, మోపిదేవి శివకు మార్, పులిగడ్డ శివ పార్వతి, సైకం.శ్రీనివాసరావు, బట్టు మాధవి, నలుకుర్తి రాము పూలదండలు వేసి నివాళులర్పించారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కంకిపాడు : పేదల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందనియువ నాయకులు బోడె వెంకట్ రామ్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈడుపుగల్లుకు చెందిన నాగదేశ్ స్వాతి నాని దంపతులకు చెందిన చిన్నారులు ఎనోష్ కుమార్, నీతి ప్రశస్తలకు కంకిపాడు తెలుగుయువత ప్రధాన కార్యదర్శి యలమంచిలి భార్గవ రామ్ సౌజన్యంతో 10వేలు ఆర్థిక సాయం అందించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మీకోసం' అర్జీలు సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల నుండి అందుతున్న మీకోసం అర్జీలను అత్యధిక ప్రాధాన్యతతో శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, అదనపు ఎస్పీ సత్యనారాయణ కెఆర్ఆర్సిఎస్డి సి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతిలతో కలిసి నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, డ్వామా పీడీ శివప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, డిపిఓ డాక్టర్ జె అరుణ, జిల్లా ఉద్యాన అధికారి జె జ్యోతి పాల్గొన్నారు.

పోస్ట్ ఆఫీస్‌లో దాచుకున్న డబ్బులను తిరిగి ఇప్పించండి : సిపిఎం

ఉంగుటూరు పోస్ట్ ఆఫీస్ లో దాచుకున్న డబ్బులను తిరిగి ఇప్పించాలని కోరుతూ సిపిఎం

డబ్బులు ఇప్పించాలని కోరుతున్న సిపిఎం నాయకులు

ఆధ్వర్యంలో ఉంగుటూరు గ్రామస్తులు సోమవారం కలక్టరేట్‌లో మీ కోసం కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. కాయ కష్టం చేసి గత ఇరవై సంవత్సరాలుగా మా గ్రామంలో ఉన్న పోస్ట్ ఆఫీస్‌లో ప్రభుత్వ వివిధ రకాల పథకాలలో మా డబ్బులను పొదుపు చేసుకుంటూ ఉన్నామని, అవినీతికి పాల్పడిన పోస్టుమాస్టర్, పోస్ట్ మ్యాన్ ను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీ ఇచ్చిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టీవీ లక్ష్మణ స్వామి, జిల్లా కమిటీ సభ్యులు పవన్ కుమార్, అజ్మీర్, వెంకటేశ్వరరావు, లక్ష్మీ భవాని, రంగారావు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సిఆర్ఎంటిల ధర్నా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విద్యారంగంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తూ విద్యాశాఖ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్స్ (సిఆర్ఎంటిలు) న్యాయమైన డిమాండ్లపై చంద్రబాబు ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపి సిఆర్ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో సిఆర్ఎంటిలు ఆత్మగౌరవ దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఆర్ఎంటిల సంఘ జిల్లా అధ్యక్షులు ఎన్ వి.నాంచారయ్య మాట్లాడుతూ సిఆర్ఎంటిలతో సుమారు పది సంవత్సరాలుగా వేతన పెంపు లేకుండా పని చేయించుకోవటం అన్యాయమని పేర్కొన్నారు. స్కూల్ అసిస్టెంట్లకు అవసరమైన అన్ని అర్హతలు సిఆర్ఎంటిలకు ఉన్నప్పటికీ, పనిభారానికి తగిన విధంగా స్కూల్ అసిస్టెంట్లతో సమానమైన మినిమం టైం స్కేల్ అమలు చేయడం లేదని విమర్శించారు. సిఆర్ఎంటిలకు నిర్దిష్టమైన జాబ్ చార్ట్ రూపొందించి, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వారిలో నెలకొన్న అభద్రతాభావాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే, విద్యాశాఖలో విలీనం చేసే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఆర్ఎంటిలు ఆత్మగౌరవ దీక్షకు సిఐటియు జిల్లా కార్యదర్శి బూర సుబ్రమణ్యం మద్దతు తెలిపారు. ఎస్టియు స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) రాష్ట్ర అధ్యక్షులు ఎల్. సాయి శ్రీనివాస్ మద్దతు తెలిపారు. ఈ దీక్షలో సిఆర్ఎంటిఎల, జిల్లా జె ఎ సి, కార్యదర్శి జాన్ మోజీ ,జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్ ఎన్ దేవేంద్ర రావు ప్రశాంతి, రాధికా, రామకష్ణ, శ్యాంబాబు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డికె బాలాజీకి వినతిపత్రం అందజేశారు.

20న నూతన తరహా న్యాయ సేవల శిబిరం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : పెడనలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నూతన తరహా న్యాయ సేవల శిబిరం డిసెంబర్ 20 తేదీన నిర్వహిస్తున్నామని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ (డిఎల్ఎస్ఎ) కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకృష్ణయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఆయన జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమై నూతన తరహా న్యాయ సేవల శిబిరం కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై చర్చించారు. కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, కార్యక్రమ నోడల్ అధికారి డిఆర్డిఏ పీడీ హరిహరనాథ్, గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవద్ధుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు పాల్గొన్నారు.

పొట్టిశ్రీరాములుకు ఘన నివాళి



అవనిగడ్డలో నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం నగరపాలక సంస్థ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సోమవారం ఘనంగా నిర్వహించారు. మొదటిగా బాపిరాజు తన సిబ్బందితో కలిసి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ప్రత్యేక తెలుగు మాట్లాడే రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ : స్వాతంత్ర సమరయోధులు పొట్టి శ్రీరాములు వర్ధంతిని అవనిగడ్డలో ఘనంగా సోమవారం నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు పూలదండలు వేసి నివాళులర్పించారు. శివాలయం కమిటీ చైర్మన్ ఘంటసాల రాజామోహన్రావు, పార్టీ నాయకులు బండే రాఘవ, మండలి రామ్మోహన్రావు, దాసినేని శ్రీనివాసరావు, మెగా వత్ గోపి, గుంటూరు వినయ్, కంచర్ల ఆనంద్, ముళ్ళపూడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. ఫైర్ స్టేషన్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు, గాంధీ విగ్రహాల వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గాంధీ, పొట్టి శ్రీరాములు, రోశయ్య విగ్రహాలకు పూలదండలు వేసి నివాళు లర్పించారు. గ్రామ వైశ్య ప్రముఖులు మానేపల్లి పెద్దకోటయ్య, దేశ జగన్మోహన్రావు, మానేపల్లి రుషి తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-మొవ్వ:అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి వేడుకలను మొవ్వ సెంటర్లో ఆర్యవైశ్య సంఘ నాయకులు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు తో పాటు,మొవ్వ మండల ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి పువ్వాడ సురేష్, నందిపాటి వెంకటేశ్వర్లు, మాటూరువెంకటేశ్వరరావు, గ్రామస్తులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పొట్టి శ్రీరాములు తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే సంకల్పంతో ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరుయ్యారని జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ,శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించినారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి.నాయుడు , ఇతర పోలీసు అధికారులు, జిల్లా పోలీస్ కార్యాలయ ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.ప్రజాశక్తి - గుడివాడ : అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకవరపు సునీల్ అన్నారు. సోమవారం స్థానిక అమరజీవి పొట్టి శ్రీరాములు చౌక్‌లో ఆర్యవైశ్య సంఘం, శ్రీకన్యకా పరమేశ్వరి దేవస్థానం, ఆర్యవైశ్య ప్రముఖుల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణ వైశ్య సంఘ అధ్యక్షుడు జవ్వాజి గంగరాజు, పట్టణ వైశ్య సంఘాల పెద్దలు పోకూరి మోహనరావు ,బొగ్గారపు తిరుపతయ్య, కొనకళ్ల సీతయ్య, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పాల్గొన్నారు.

శాతవాహన రైలు మచిలీపట్నం నుండి నడపాలి

ప్రజాశక్తి - గుడివాడ : మచిలీపట్నం, గుడివాడ మీదుగా శాతవాహన ఎక్స్‌ప్రెస్‌ను నడపాలని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యేశ్వరరావు కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మను కోరారు. సోమవారం వందేభారత్ ట్రైన్‌ను గుడివాడ రైల్వేస్టేషన్‌లో ప్రారంభించేందుకు వచ్చిన కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను కలిసి ఈ మేరకు చల్లగుళ్ళ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచూర్ ఎక్స్‌ప్రెస్‌ను పండగ ప్రత్యేక ట్రైన్‌గా నడిపిస్తున్నారని దానిని రెగ్యులర్‌గా నడపాలన్నారు. అలాగే మచిలీపట్నం నుండి విశాఖపట్నం వెళ్లే 1719 ట్రైన్ గతంలో పాస్టు పాసింజర్‌గా నడిపేవారని ప్రస్తుతం దీనిని ఎక్స్‌ప్రెస్‌గా నడిపిస్తున్నరని దాని వల్ల పేదవర్గాల వారికి భారంగా మారిందని దానిని గతంలో మాదిరిగానే నడపాలని, విజయవాడ నుండి సికింద్రాబాద్ మధ్య నడిచే శాతవాహన ఎక్స్‌ప్రెస్‌ను మచిలీపట్నం నుండి నడపాలని కోరారు.

కూటమి పాలనలో దాడులు, అక్రమ కేసులు : ఎంపిపి

ప్రజాశక్తి-గన్నవరం : కూటమి పాలనలో వైఎస్సార్ సీపీ నేతలపై అక్రమ కేసులు, దాడులు చేయడం మాత్రమే జరిగాయని గన్నవరం ఎంపిపి అనగాని రవి ఆరోపించారు. సోమవారం నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రవి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న సంతకాల సేకరణలో బాగంగా గన్నవరం నియోజకవర్గం లో 50వేల మంది సంతకాలు చేశారని, ఈ సంతకాల ద్వారా కూటమి ప్రభుత్వం 18నెలల పరిపాలన పై ఉన్న వ్యతిరేకత బయటపడిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, ఎన్నికల హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ప్రభుత్వం ద్వంద్వ వైఖరి చూపుతోందని అన్నారు. విశాఖ స్టీల్ పై పవన్ కల్యాణ్ గతంలో చేసిన ఆరోపణలు ఇప్పుడు ఎందుకు మౌనం దాల్చాయని అన్నారు. ఈ కార్యక్రమం లో ముస్తాబాద్ పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు మేచినేని బాబు, గన్నవరం మాజీ ఎంపిటిసి మోదుగుమూడి వెంకటేశ్వరరావు, గన్నవరం వార్డ్ సభ్యులు లుక్కా ప్రసాద్ పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవారత్న అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం కుందేరుకు చెందిన మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజుకు ఆదివారం సాయంత్రం గుంటూరులో జరిగిన మాలల ఆత్మీయ కలయిక కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవరత్న అవార్డును అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా జాతి ఔన్నత్యం కోసం కృషి చేస్తున్నటువంటి వ్యక్తులను సత్కరించటంలో భాగంగా గోగులమూడి రాజు చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు డా. గోదా జాన్ పాల్ చేతుల మీదుగా ప్రధానం చేసినట్లు రాజు తెలిపారు. డా.బి.ఆర్ అంబేద్కర్ సేవ రత్న అవార్డ్ అందుకున్న రాజు ను దళిత సంఘాలతో పాటు, పలు ప్రముఖులు అభినందించారు.

31న యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో సోమవారం జిల్లా అధ్యక్షులు ఎం వెంకటేశ్వరావు అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన కౌన్సిల్ జనరల్ సమావేశం ఈనెల 31న బంటుమిల్లిలో నిర్వహిస్తున్నట్లు, ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఉపాధ్యాయులకు నేతలు పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ షేక్ సాబ్జి రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల అధ్యక్షులు మనుబాబు, వి.మధుసూదన్ రావు, జనరల్ సెక్రటరీ ఉప్పాల నాంచారయ్య, కోశాధికారి ఆర్ వెంకటేశ్వరరావు, ఘంటసాల మండలం నాయకులు ఎ. శ్రీనివాసరావు, టి..నాగేశ్వరరావు, కె.రవీంద్ర, సిఐటియు మండల కన్వీనర్ మహమ్మద్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపును ముందుకు తీసుకెళ్దాం

- ఏపి జెన్‌కో ఎమ్‌డి ఎస్.నాగలక్ష్మి

ప్రజాశక్తి-విజయవాడ : సమష్టి భాగస్వామ్యంతో ఇంధన పొదుపుతో స్వర్ణాంధ్ర 2047 దిశగా అడుగులు వేద్దామని.. మహెూద్యమంగా ఇంధన పొదుపును ముందుకు తీసుకెళ్దామని ఏపీ జెన్‌కో ఎండీ ఎస్.నాగలక్ష్మి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు-2025లో భాగంగా సోమవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం వరకు జరిగిన ర్యాలీ, స్టేడియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఏపీ జెన్‌కో ఎండీ ఎస్.నాగలక్ష్మి, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్, ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి, నెడ్‌క్యాప్ వీసీ, ఎండీ కమలాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఏపీ సీపీడీసీఎల్, బీఈఈ సౌజన్యంతో స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, పవర్ యుటిలిటీ డైరెక్టర్లు తదితరులతో కలిసి జాతీయ ఇంధన పొదుపు పోస్టర్లను ఆవిష్కరించారు. విద్యుత్ పొదుపు సందేశం అందరికీ చేరేలా పాటుపడతానంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జెన్‌కో ఎండీ నాగలక్ష్మి మాట్లాడుతూ వ్యక్తులు, పారిశ్రామిక సంస్థలు, ఆసుపత్రులు, విద్యా సంస్థలు.. ఇలా ప్రతిఒక్క వ్యక్తి, సంస్థా ఇంధన పొదుపు దిశగా పయనించాలని.. భవనాలు కూడా హరిత ప్రమాణాలను పాటించాలని కోరారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. ఇంధనాన్ని వధా చేస్తే డబ్బును వృధా చేసినట్లేనని.. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తెరిగి సేవ్ ఎనర్జీ - సేవ్ మనీ నినాదాన్ని సరైన విధంగా అర్థం చేసుకుంటూ ఇంధన పొదుపును పాటించాలని అన్నారు. ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్ మాట్లాడుతూ ఇంధన పొదుపును ప్రతిఒక్కరూ తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని.. సౌర, పవన తదితర పునరుత్పాదక ఇంధన వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్యకర పర్యావరణాన్ని భావితరాలకు బహుమతిగా అందిద్దామన్నారు. ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి మాట్లాడుతూ.. విద్యుత్ లేనిదే అడుగు కూడా ముందుకేయలేని పరిస్థితి అని.. నాణ్యమైన విద్యుత్‌ను సరసమైన ధరలకు అందించినప్పుడే అభివద్ధి సాధ్యమని పేర్కొన్నారు. నెడ్‌క్యాప్ వీసీ, ఎండీ కమలాకర్ బాబు . కార్యక్రమంలో కళాజాత ప్రదర్శనలతో విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, పవర్ యుటిలిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మేనేజ్‌మెంట్ ప్రాక్టీసెస్‌పై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులోని శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబిఎ విభాగం ఆధ్వర్యంలో మేనేజ్‌మెంట్ ప్రాక్టీసెస్ అంశంపై సోమవారం విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. బిర్లా న్యూ లిమిటెడ్ సంస్థ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ ఎన్. శేష శ్రీనివాస్ పరిశ్రమలో తనకు ఉన్న విస్తత అనుభవాన్ని ఆధారంగా చేసుకుని నాయకత్వ లక్షణాలు, సమర్థవంతమైన నిర్వహణ విధానాలు వివరించారు. విద్యార్థులు భవిష్యత్తులో పరిశ్రమలలో ఎదుర్కొనే సవాళ్లు, ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివద్ధి, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, జట్టు నిర్వహణ వంటి అంశాలపై స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు మేనేజ్‌మెంట్ విద్యను ప్రాయోగిక దక్పథంతో అర్థం చేసుకునేందుకు ఎంతో దోహదపడిందని ఎంబిఎ విభాగ అధ్యాపకులు తెలిపారు.

సామాజిక సేవకులే మూల స్తంభాలు

ప్రజాశక్తి-మైలవరం : ప్రాంతమైన, రాష్ట్రమైన, దేశమైన అభివద్ధి చెందాలంటే సామాజిక సేవకులే మూల స్తంభాలని స్థానిక లీలావతి గిరిజన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడత లక్ష్మీనారాయణ అన్నారు. సామాజిక సేవా దక్పథాన్ని విద్యార్థుల్లో పెంపొందించేందుకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవఅనేది మన బాధ్యతని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం వివిధ వత్తుల వేషధారణలతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి రాధాకుమారి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

19న అంతర్ కళాశాలల సాంకేతిక, సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్టూడెంట్స్ అసోసియేషన్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో డిసెంబర్ 19న బ్లిట్జ్ క్రీగ్ 2026 పేరుతో రాష్ట్రస్థాయి అంతర్ కళాశాలల సాంకేతిక, సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అసోసియేషన్ ద్వారా 2006 నుండి నిరంతరాయంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యం, సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించేందుకు ఎంతో ఉపకరిస్తుందని తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు తమ సాంకేతిక, సాంస్కృతిక నైపుణ్యాలతో ఇతరులతో పోటీ పడటానికి ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తుందన్నారు. కంప్యూటర్ సైన్స్ ఉప విభాగాధిపతి కోనేరు సుధీర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా సాంకేతిక పత్ర సమర్పణ, పోస్టర్ ప్రజెంటేషన్, కంప్యూటర్ క్విజ్, కోడింగ్ అండ్ డీకోడింగ్, టెక్నికల్ రిడిల్స్, ట్రెజర్ హంట్, స్పాట్ ఫోటోగ్రఫీ, మిస్టర్ అండ్ మిస్ బ్లిట్జ్ క్రీగ్ వంటి తొమ్మిది అంశాలలో వివిధ కళాశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గన్నవరం హెచ్.సీ.యల్. టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ బొర్రా సురేష్ బాబు హాజరు కానున్నట్లు కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ రవికిరణ్ తెలిపారు.

పంచాయతీలకు వాహనాలు అందజేత

ప్రజాశక్తి-విజయవాడ : ఎన్టీఆర్ జిల్లాలో గ్రామపంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణలో భాగంగా ఇంటింటి నుంచి తడి చెత్త - పొడి చెత్త వేరుగా సేకరించేందుకు ఏడు బ్యాటరీ ఆపరేటెడ్ వెహికల్స్ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుండి మన జిల్లాకు అందాయి. వీటివల్ల గ్రామాల్లో చెత్త సేకరణ సులభతరమవుతుంది. ఈ ఆటోలను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో గ్రామ పంచాయతీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీనరసింహం, డీపీవో పి.లావణ్య కుమారి, డివిజనల్ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

కార్ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ : ప్రముఖ వాహన ఉత్పత్తి దారులైన టాటా మోటార్స్ ఆథరైజ్డ్ డీలర్ జాస్పర్ ఇండస్ట్రీస్ గొల్లపూడిలో నూతనంగా టాటా కార్ సేల్స్ షోరూమ్, సర్వీస్‌ను ట్రాన్స్ పోర్ట్ జాయింట్ కమిషనర్ ఎ.మోహన్ సోమవారం ప్రారంభించారు. టాటామోటార్స్ సేల్స్ రీజనల్ మేనేజర్ గోపీకృష్ణా గోపు మాట్లాడుతూ గొల్లపూడి పరిసర ప్రాంతాల వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా నూతన టాటా కార్ షోరూమ్ ను జాస్పర్ ఇండస్ట్రీస్ ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ప్రారంభోత్సవ సందర్భంగా కార్లపై ఆకర్షణీయమైన ఆఫర్లను అందించనున్నట్లు జాస్పర్ మేనేజింగ్ డైరెక్టర్ బాడిగ సుమంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టాటా మోటార్స్ ప్రతినిధులు, సంస్థ డైరెక్టర్ పి.వి. సత్యన్నారాయణరావు, పారిశ్రామిక వేత్తలు, వినియోగదారులు, ఫైనాన్షియర్స్ తదితరులు పాల్గొన్నారు.

స్వభాషాభిమానంతో పరభాషలపై పట్టు

- కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఎన్.ఉష

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అమెరికన్ తత్వవేత్త, ఆధునిక భాషాశాస్త్ర పితామహుడు నోమ్ చాంస్కి మాతృభాష గురించే అంతర్జాతీయ వేదికలపై తరచూ ప్రస్తావించేవారని, ఇంగ్లిష్ లాంటి పరభాషలపై పట్టు సాధించాలనుకునే ప్రతి ఒక్కరూ ముందుగా స్వభాషలో రాణించాలని కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.ఉష తెలిపారు. సోమవారం ఉదయం విజయవాడ పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఇంగ్లిష్ విభాగం సమకాలీన ఆంగ్లసాహిత్యం, భాషా సంస్కృతులపై వెబినార్ హాలులో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సును ప్రొఫెసర్ ఉష లాంఛనంగా ప్రారంభించారు. కళాశాల కన్వీనర్, సిద్ధార్థ అకాడమీ జాయింట్ సెక్రెటరీ నిమ్మగడ్డ లలితప్రసాద్ మాట్లాడుతూ యువత సాహిత్య అధ్యయనం చేస్తేనే జీవితపరిశీలన మెరుగుపడుతుందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ మేకా రమేశ్ మాట్లాడుతూ మార్పు అనేది భాష మౌలిక లక్షణమని, ఎప్పటికప్పుడు అవసరాలకు తగినట్లు కొత్త పదాలు తయారవ్వాలన్నారు. డీన్ ఆచార్య రాజేశ్ సి.జంపాల మాట్లాడుతూ భాషతోనే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈ సందర్భంగా పరిశోధన పత్రాలతో కూడిన ప్రత్యేక సంచికను డాక్టర్ ఉష ఆవిష్కరించి తొలి ప్రతిని ఆంగ్ల విభాగాధిపతి డా. శ్రీలతకి అందచేశారు.

చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-కంచికచర్ల : చదువుతోపాటు క్రీడలు ఆటల పోటీలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కంచికచర్ల ఎస్సై పి.విశ్వనాథ్ తెలిపారు. కంచికచర్ల మండలం కేసర బిజెటి హైస్కూల్ విద్యార్థులు కరాటే, కుంఫూ ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు సాధించారు. ఈ సందర్భంగా హైస్కూల్లో జరిగిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఎస్ఐ విశ్వనాథ్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేస్తూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఫాతిమా రాణి మాట్లాడుతూ చిలకలూరిపేటలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ ఓపెన్ ఛాంపియన్షిప్ జూనియర్ బాలుర కటాస్ విభాగంలో టి.అవినాష్, కె.ఆనంద్, ఆర్.అఖిల్, ఆర్.నిఖిల్ బి.అక్షయ్, కె.శ్రీనివాస్, కె.కృష్ణవంశీ, పి.హరీష్, జి ధనుష్, బి ప్రతాప్ బంగారు పతకాలు సాధించారన్నారు. బాలికల జూనియర్ కటాస్ విభాగంలో బి. సుష్మ, జే. రేణుక టి. ఆరాధ్య బి. శ్రీలత, సి హెచ్. లావణ్య, కె. సాత్విక, బి. మానస బంగారు పతకాలు సాధించి, ఓవరాల్ గ్రాండ్ చాంపియన్ షిప్ వారి సొంతం చేసుకున్నారని తెలిపారు.

ఎలక్ట్రికల్ వాహనాలు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామంలో సోమవారం రామ్‌కో సిమెంట్స్ ఫ్యాక్టరీ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర 2047- పి4 కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, ఎలక్ట్రికల్ ఆటోలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, ఎలక్ట్రికల్ వాహనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ బాలకృష్ణ, ఫ్యాక్టరీ యాజమాన్యం ఎస్‌విఆర్‌కె మూర్తి రావు, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.